RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 62 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 25 ఆదివారం,మే,2025 | పేజీలు : 4+ | ₹3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## భాషా సంస్కృతులను ప్రతిబింబించేలా తరగతి గదిలో పండితుల బోధనలు కొనసాగాలి

## రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ అనురాధ



నాగర్ కర్నూల్ జిల్లా మే 24 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) తరగతి గది బోధన భాష, సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఉండాలి అంటే, విద్యార్థుల సాంస్కృతిక, భాషా నేపథ్యాలను గౌరవించి, బోధనను వారికి అర్థమయ్యే ఆసక్తికరమైన రీతిలో భాషా పండితులు బోధన తరగతులను అందించాలని భాషా పండితుల రాష్ట్ర స్థాయి రిస్వర్స్ పర్సన్ అనురాధ అన్నారు .శుక్రవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న తెలుగు, హిందీ భాషా పండితుల శిక్షణా తరగతులను ఆమె సందర్శించి, శిక్షణకు హాజరైన భాషా

**• పండితులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ....**

మాతృభాషా పై విద్యార్థులు పట్టు సాధించేలా బోధనా పద్ధతులను ప్రతి ఉపాధ్యాయుడు విధిగా నిర్వర్తించాలన్నారు.భాషా పండితులు తమ బోధనా పద్ధతులను ఆకర్షణీయ వాతావరణం కల్పించుకోవాలన్నారు. తరుగతిగది బోధనలో భాషా సంస్కృతులను ప్రతిబింబించడం ద్వారా, విద్యార్థులకు తమ సాంస్కృతిక, భాషా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి, విభిన్న సంస్కృతులను అర్థం చేసుకోవడానికి అవకాశం లభిస్తుందని ఆమె చెప్పారు. అంతేకాకుండా, ఇది తరగతి గదిలో ఒక స్నేహపూర్వకమైన, సంక్షేమ వాతావరణాన్ని సృష్టించడంలో సహాయపడుతుందని, సూచించారు. మాతృభాషాలో విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా నూతన బోధన పద్ధతులను అనుసరించాల్సిన ఆవశ్యకతపై ప్రతి భాషా పండితుడు దృష్టిసారించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో తెలుగు, హిందీ భాషా పండితుల ఆర్పీలు కమలేకర్ నాగేశ్వరరావు సలీం యాకూబ్ అలీ షఫీ, జ్ఞానేశ్వర్ బాలయ్య శ్రీనివాసులు గౌడ్ వెంకట్ స్వామి గౌడ్, భాషా పండితుల అధ్యక్షులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్‌కు రాష్ట్రపతి భవన్ నుంచి ఫోన్




హైదరాబాద్ మే 24 (నగరనిజం న్యూస్ )మాచన రఘునందన్ ఈ..పేరు ఉన్న వ్యక్తి ఓ సాదా సీదా ఉద్యోగి పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్.కాని ఆయన జనహితం కోసం, సామాజిక బాధ్యత గా సమాజ సేవ కూడా చేస్తున్నారు.వృత్తి లోనే ప్రవృత్తిని వెతుక్కొని.. సమాజ హితం కోసం తపిస్తున్న అధికారి గా పేరు తెచ్చుకున్నారు.22 ఏళ్లుగా పొగాకు నియంత్రణపై పోరాటం చేస్తున్న..రఘునందన్ కు.. తాజాగా రాష్ట్రపతి భవన్ అధికార వర్గాలు ఫోన్ చేశారు.మీ పొగాకు నియంత్రణ కృషి అభినందనీయం అని కొనియాడారు.ఈ సందర్భంగా ప్రత్యేక కథనం...వృత్తి లోనే ప్రవృత్తి ని వెతుక్కున్నారు మాచన రఘునందన్. సగటు మనిషిపై వ్యసన పరుడిగా..ము ద్ర వేస్తున్న పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకం గా..22 ఏళ్లుగా పోరాటం సలుపు తున్నారు. పొగాకు ఉత్పత్తుల బారిన పడుతూ ప్రాణాంతకమైన వ్యాధులను కొని తెచ్చుకోవద్దని చెప్తూ సమాజ శ్రేయస్సుకు పాటు పడుతున్నారు.పొగాకు ఉత్పత్తుల కు వ్యతిరేకంగా తనదైన రీతిలో పోరాటం చేస్తున్నారు. పొగాకు వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అందరిలో అవగాహన కల్పిస్తున్నారు. పొగాకు.. వ్యసనపరుల బతుకుల్లో పొగ బెడు తున్న తీరును సామాజిక మాధ్యమాల ద్వారా వివరిస్తున్నారు.పొగాకు ఉత్పత్తులపై తిరుగుబాటు జెండా ఎగురవేసిన రఘునందన్ సేవలు అభినందనీయం.

**• సామాజిక స్పృహతో..**

రఘునందన్ మాచన..మేడ్చల్ జిల్లా కేశవరం వాస్తవ్యుడు. ఆయన తండ్రి అభిమన్యు ఆంగ్లభాషా పండితుడు. ఆయన రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రపతి పురస్కారాన్నందుకున్నారు. అలా భావి పౌరులను తీర్చిదిద్దే క్రమంలో తనదైన సేవలు అందిస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా పేరు గడించారు.తండ్రికి తగ్గ కొడుకు అనిపించుకునేలా రఘునందన్ సమాజ శ్రేయస్సు కోసం తనవంతు కృషి చేస్తున్నారు. యువత పెడదోవ పట్టకుండా తనదైన రీతిలో స్పందిస్తూ గుర్తింపు తెచ్చుకున్నారాయన. పౌర సరఫరాల శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌గా నిత్యం దాడులు, తనిఖీలు నిర్వ హించే అధికారులు ఎందరో ఉన్నారు.కానీ రఘునందన్ మాచన అలా కాదు. ఉద్యోగాన్ని తన విధిగానో, ఓ అధికారిగా తాను నిర్వర్తించాల్సిన బాధ్యతగానో మాత్రమే భావించలేదాయన. అందులో మానవత దృక్పథాన్ని వెతుక్కున్నారు. సమాజాన్ని మా ర్చాలన్న తపన ఆయనలో కనిపిస్తుంది. అలా కమిట్‌మెంట్‌తో సామాజిక స్పృహతో పనిచేస్తుంటారు రఘునందన్.

**• సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తూ..**

పొగాకు నియంత్రణపై రఘునందన్ సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోస్టులు అంతర్జాతీయంగా అన్ని సమాజాలను చేరుతూ ఆలోచింపజేస్తున్నాయి. ఎక్స్ ద్వారా ఆయన పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా చేస్తున్న ప్రచారం, జర్మనీ దేశస్తులను ఆకట్టుకోగా ప్రపంచ ఆరోగ్య సంస్థ తమ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా రఘునందన్‌ను ఆహ్వానించింది.

**• దేశం తరపున పాల్గొనడం ఆనందాన్నిచ్చింది..**

పంజాబ్ ఛండీగడ్‌లో జరిగిన పొగాకు నియంత్రణ అంతర్జాతీయ సదస్సులో భారత్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ గౌరవ ప్రతినిధిగా నేను పా ల్గొనడం ఆనందాన్నిచ్చింది. పొగాకు ఉత్పత్తుల వల్ల ఆరోగ్యానికీ, ఐశ్వర్యానికీ ముప్పు వాటిల్లక ముందే.. టుబాకోకు గుడ్ బై చెప్పాలన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో కలగాలని ఆశిస్తున్న వారిలో నేనొకణ్ని. నేను సుమారుగా రెండు దశాబ్దాలుగా పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నా.ఆ ఫలాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి. రిసోర్స్ సెంటర్ ఫర్ టుబాకో కంట్రోల్ సంస్థ 'టుబాకో కంట్రోల్ స్టాల్ వర్ట్'గా నా సేవలను గుర్తించిం ది. అమెరికాకు చెందిన హెల్త్ మ్యాగజీన్ పల్మనరీ మెడిసిన్ కూడా నా సక్సెస్‌ను గుర్తిస్తూ వావ్.. వెల్డన్ అని కొనియాడింది. ఇటీవల పలువురు నన్ను అభినందించడం ఆనందాన్నిచ్చింది. ఈ అభినందనలన్నీ నా బాధ్యతను మరింత పెంచాయి.

## జంగపల్లి బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



అక్బర్ పేట భూంపల్లి మండలం, మే,24,(నగర నిజం): జంగపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించిన గ్రామస్తులు. అనంతరం హనుమాన్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, మండల సేవాదళ్ అధ్యక్షులు పాతూరి భూపాల్ రెడ్డి, మల్లకు మల్లేశం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో తెలంగాణ తొలి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్‌ను ప్రారంభించిన ఆప్ట్రోనిక్స్





హైదరాబాద్ మే 24 భారతదేశంలో అతిపెద్ద ఆపిల్ ప్రీమియం రీ సెల్లర్ అయిన ఆప్ట్రోనిక్స్, తెలంగాణ తొలి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్‌ను హైదరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌లో వైభవంగా ప్రారంభించినట్లు వెల్లడించింది.ఈ స్టోర్, పూర్తి స్థాయిలో మార్పు చేయబడింది. ఈ స్టోర్‌లో ఇప్పుడు ప్రత్యేకమైన ఆపిల్-అధీకృత సర్వీస్ సెంటర్ కూడా ఉంది, ఇది ఒకే చోట సమగ్రమైన ఆపిల్ అనుభవాన్ని అందించనుంది. ఈ స్టోర్ ప్రారంభం ఆప్ట్రోనిక్స్‌కు మాత్రమే కాకుండా, తెలంగాణలోని ఆపిల్ రిటైల్ కార్యకలాపాలకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. దాని మెరుగైన డిజైన్ మరియు వృద్ధి చేయబడిన కస్టమర్ అనుభవంతో, ఈ కొత్త ప్రీమియం పార్టనర్ స్టోర్ ఆపిల్ యొక్క ఉత్తమ ప్రపంచ రిటైల్ ప్రమాణాలను కలిగి ఉంది. ఆవిష్కరణలు, లీనమయ్యే సేవను కలుసుకునే ప్రాంగణాన్ని సృష్టిస్తుంది.ప్రత్యేక మైన ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా, స్టోర్‌ను సందర్శించే కస్టమర్‌లు తాజా ఐఫోన్‌లు, మ్యాక్‌బుక్‌లు, ఐప్యాడ్‌లు మరియు ఉపకరణాలతో సహా ప్రతి ఉత్పత్తిపై కనీసం 12% తగ్గింపును పొందవచ్చు. వేడుకలు అక్కడితో ఆగవు:

- **ఆపిల్ కేర్ సేవలతో ప్రొటెక్ట్ ం పై ఫ్లాట్ 50% తగ్గింపు**
- **పాత స్మార్ట్‌ఫోన్‌లు లేదా ల్యాప్‌టాప్‌లను మార్చుకున్నప్పుడు రూ. 10,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్**
- **సర్టిఫైడ్ ఆపిల్ నిపుణుల చేత స్టోర్‌లో మార్గదర్శకత్వం**
- **కొత్తగా ఇంటిగ్రేటెడ్ సర్వీస్ సెంటర్‌లో తక్షణ అప్‌గ్రేడ్ మరియు మరమ్మతు సహాయం**

"ఆపిల్ యొక్క రిటైల్ లక్ష్యంను ప్రతిబింబించే రీతిలో తీర్చిదిద్దిన స్టోర్‌తో ఆపిల్ ప్రీమియం పార్టనర్ అనుభవాన్ని హైదరాబాద్‌కు తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నామని, ఈ ప్రారంభం ఆపిల్ యొక్క తాజా సాంకేతికతకు అసాధారణమైన సేవ , లభ్యతను అందించడంలో మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది" అని ఆప్ట్రోనిక్స్ వ్యవస్థాపకుడు సుతీందర్ సింగ్ అన్నారు."తెలంగాణలో మొట్టమొదటి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్‌ను ప్రారంభించడం గౌరవంగా భావిస్తున్నామన్నారు.. ఇది స్టోర్ కంటే ఎక్కువ – ఇది మా బ్రాండ్ నైతికత , మా కస్టమర్‌లు మాపై ఉంచిన నమ్మకానికి ఒక వేడుక. ఇంటిగ్రేటెడ్ సర్వీస్ సెంటర్ మరియు ప్రత్యేకమైన "తెలంగాణలో మొట్టమొదటి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్‌ను ప్రారంభించడం గౌరవంగా భావిస్తున్నాము. ఇది స్టోర్ కంటే ఎక్కువ – ఇది మా బ్రాండ్ నైతికత , మా కస్టమర్‌లు మాపై ఉంచిన నమ్మకానికి ఒక వేడుక. ఇంటిగ్రేటెడ్ సర్వీస్ సెంటర్ మరియు ప్రత్యేకమైన ప్రారంభోత్సవ ఆఫర్‌లతో, మా కస్టమర్‌ల కోసం యాపిల్ కొనుగోలు , యాజమాన్య అనుభవాలను పెంచడానికి మేము సంతోషిస్తున్నామన్నారు." అని ఆప్ట్రోనిక్స్ సీఈఓ మేఘనా సింగ్ అన్నారు.ఇనార్బిట్ మాల్‌లోని కొత్త స్టోర్ అత్యాధునిక ఆపిల్ ఉత్పత్తులకు కేంద్రంగా మాత్రమే కాకుండా, సౌకర్యవంతమైన సేవ మరియు నిపుణుల సలహా కోసం గమ్యస్థానంగా కూడా పనిచేస్తుంది. మీరు మీ మొదటి ఐఫోన్‌ను కొనుగోలు చేయాలనుకుంటున్నా లేదా పాత మ్యాక్‌బుక్‌ను విక్రయించాలనుకుంటున్నా , ఆప్ట్రోనిక్స్ ఇనార్బిట్ ప్రతి కస్టమర్ ప్రయాణం ప్రీమియం అని నిర్ధారిస్తుంది.ఈ ప్రతిష్టాత్మక ప్రారంభోత్సవాన్ని వేడుక జరుపుకోవడానికి మీరందరూ మాతో చేరాలని మేము ఆహ్వానిస్తున్నాము. ఈ గర్వించదగ్గ క్షణంలో భాగం అవ్వండి , తెలంగాణలో ఆపిల్ రిటైల్ భవిష్యత్తు కార్యకలాపాలను ఆస్వాదిస్తూ ప్రత్యేకమైన ఆఫర్‌లను సొంతం చేసుకోండి.హైదరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌లోని ఆప్ట్రోనిక్స్‌ను సందర్శించండి – ఇక్కడ ఆవిష్కరణలు శ్రేష్ఠతను కలుస్తాయి.నిబంధనలు షరతులు వర్తిస్తాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



అక్బర్ పేట భూంపల్లి మండలం, మే ,24,(నగర నిజం): ఖాజీపూర్ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ పేర్క మధు గారి మేనకోడలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

**NATIONAL TAP DANCE DAY**



# ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన పేదలు ఇల్లు నిర్మించుకొని మీ కలలను సాకారం చేసుకోవాలి

- కందుకూరు ఎంపిడివో సరిత





కందుకూరు,మే 24(నగర నిజం) :పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు ఇండ్లు నిర్మించుకొని మీ కలలను సహకారం చేసుకోవాలని కందుకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరిత సూచించారు.శుక్రవారం కందుకూరు మండల పరిధిలోని దెబ్బడగూడ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ ఏనుగుల శ్రావణి జంగారెడ్డిలతో కలసి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఇల్లు నిర్మించాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళు న్నారని అందుకు లబ్ధిదారులు పూర్తిగా సహకరించారని ఆమె తెలిపారు.ఎస్సీ, ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి 6 లక్షలు బీసీలకు ఇతరులకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.ఇట్టి ఇందిరమ్మ ఇళ్లకు ఈనెల 25 వరకు పనులు ప్రారంభించాలని ఆమె అన్నారు. కొత్తగూడలో ఇందిరమ్మ లబ్ధిదారులతో అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ అవగాహన సదస్సులో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు గ్రామ కార్యదర్శి,ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఆమె అందజేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్,జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి,కందుకూరు మండల మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి, దెబ్బడగూడ గ్రామ కార్యదర్శి శ్రీహరి, కొత్తగూడ గ్రామ కార్యదర్శి ఉమాదేవి, దెబ్బడగూడ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నీలం వెంకటేష్,మల్లెపల్లె ప్రభాకర్,గాదే యాదగిరి,దేరంగుల వసంత,మాజీ కో- ఆప్షన్ సభ్యులు సులేమాన్,పిఎసిఎస్ డైరెక్టర్ టి.జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి,బొడ్డు బాల్ రెడ్డి,ఎండి.వహీద్,కొత్తగూడ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొక్క సంజీవరెడ్డి,సొదపు శేఖర్ గౌడ్,కుమ్మరి కృష్ణయ్య,ఎండి.ఖధీర్,కాంగ్రెస్ నాయకులు బొక్క భూపాల్ రెడ్డి,దామోదర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,లక్ష్మీపతి గౌడ్, అంగన్వాడీ టీచర్ తల్లోజు సరస్వతి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేయాలి: డిఇఓ రమేష్ కుమార్




నాగర్ కర్నూల్ జిల్లా మే24 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీనికోసం నాణ్యమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ సబ్జెక్టుల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం డిఇఓ రమేష్ కుమార్ సందర్శించారు.ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూ... ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్న నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని డిఇఓ రమేష్ కుమార్ స్పష్టం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం, మౌలిక సైన్స్, గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధ ఆధారంగా అభివృద్ధి పరచటం, పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని దీనిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ సబ్జెక్టులలోని అంశాలపై ఉపాధ్యాయులకు ఆర్ పి లు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందేందుకు ఫిజికల్ సైన్స్‌కు చెందిన ఉపాధ్యాయులు 105 మంది,బయోలాజికల్ సైన్స్‌కు చెందిన 106 మంది ఉపాధ్యాయులు మొత్తం 211 మంది ఉపాధ్యాయులు హాజరైనట్లు కోర్స్ డైరెక్టర్ శోభారాణి తెలిపారు.ఈ శిక్షణ తరగతుల్లో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మూడు ముక్కలాటతో దిగజారుతున్న కేటీఆర్ మానసిక పరిస్థితి

- పార్టీ నేతలు పిచ్చాసుపత్రిలో పరీక్షలు చేయిస్తే బాగుంటుంది
- ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,24,(నగర నిజం): కాలేశ్వర బారాజ్ లను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి కూల్చారని కేటీఆర్ ఆరోపించడం పట్ల ఆయన మానసిక పరిస్థితిపై అనేక అనుమానాలు వస్తున్నట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆరోపించారు. గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజహర్ జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి ముమ్మద్ అజ్గర్ తోహిద్ తో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీలో మూడుముక్కలాట కొనసాగుతుండ%శీ%డం, అభద్రతాభావంతో ఉన్న ఆయన మానసిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ నేతలు ఆయనను పిచ్చాసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించాలని సలహా ఇచ్చారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ కవిత ఆమె తండ్రి కెసిఆర్ కు రాసిన లేఖతోనే బిఆర్ఎస్ పార్టీ దుస్థితి అర్థమవుతుండగా, తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి కేటీఆర్ తంటాలు పడుతున్నట్లు చెప్పారు. కాలేశ్వరం అవినీతిని కాంగ్రెస్ పార్టీ మొదటినుండి బహిర్గతం చేస్తుండగా, నిష్పక్షపాతంగా జరుగుతున్న దర్యాప్తు కమిషన్ వద్ద వివరాలు వెల్లడించాలని సూచించారు. అయితే కమిషన్ ఎదుట హాజరు నుండి తప్పించుకోవడానికి కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు పన్నుతున్న కుట్రలో భాగంగానే రైతులు, ప్రజలను రెచ్చగొడుతున్నట్లు స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు, కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో కెసిఆర్ కుటుంబం ఒక్కొక్కరుగా అమెరికా వెళ్తుండడాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నట్లు తెలిపారు. ఏడు దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు చారిత్రాత్మక కట్టడాలుగా నిలుస్తుండగా, కేవలం కమిషన్ల కోసం అంచనాలు పెంచి నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వారి అవినీతిని బట్టబయలు చేసిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత కేసీఆర్ ప్రభుత్వ%శీ% పూర్తిగా దిగజార్చినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు వివరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేతి రెడ్డి వెంకటరామిరెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే,24,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని లక్ష్మణ్ గార్డెన్ లో ఈరోజు ప్రజ్ఞాపూర్ పిఎసిఎస్ డైరెక్టర్ మారగాని మల్లేశం గౌడ్ కూతురి వివాహం లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేతి రెడ్డి వెంకటరామిరెడ్డి . ఈ కార్యక్రమంలో మామిండ్ల సురేష్ గౌడ్, చెక్కిళ్ళ రమేష్ గౌడ్ , వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వివాహ మహోత్సవంలో కుటుంబ సమేతంగా హాజరైన మాజీ టిఆర్ఎస్ ఎమ్మెల్యే కందాళ




ఖమ్మం: మే 24, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా ముదిగొండ వెంకటగిరి క్రాస్ రోడ్ సమీపంలోని శ్రీ హర్ష కన్వెన్షన్ హాల్‌లో కందాళ క్రాంతి కుమార్ - వీణల కుమార్తె సిరివెన్నెల మరియు తరుణ్ రామ్ వివాహ మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న పాలేరు మాజీ శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట ఎమ్మెల్యే శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి మరియు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# గజ్వేల్‌లో తిరంగా యాత్ర....




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే,24,(నగర నిజం): ఆపరేషన్ సిందూర్‌తో భారత సైన్యం చూపెట్టిన పరాక్రమాన్ని, ధైర్య సాహసాలను కీర్తిస్తూ.. భారత సైనిక చర్య విజయానికి మద్దతుగా గజ్వేల్ లో ' తిరంగా యాత్ర 'లో గజ్వేల్ ప్రాంత పౌరులంతా, పార్టీలకు, కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరుకుంటున్న మీ అర్థం మహేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థలం అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ప్రారంభమై ఇంద్ర పార్క్ చౌరస్తా మీదుగా వివేకానంద చౌరస్తా వద్ద ముగింపు కార్యక్రమం ఉంటుంది

# భార్యపై భర్త మాధవరావు అత్యాయత్నం



ఖమ్మం: మే 24, ( నగర నిజం బ్యూరో ): భద్రాచలం కొత్తగూడెం జిల్లా భార్యపై భర్త మాధవ రావు పాశవిక దాడి భర్తకు అక్రమ సంబంధం ఉండటంతో భర్త నుండి వేరుగా వచ్చి కొత్తగూడెం లోని అశోక్ నగర్ ప్రాంతంలో తల్లి దగ్గర ఉంటున్న లావణ్య నిన్న మధ్యాహ్నం కొత్తగూడెంలో ఉంటున్న లావణ్య ఇంటికి వచ్చి కత్తితో దాడి చేసిన మాధవరావు .అడ్డు వచ్చిన అత్తపై కూడా దాడికి దిగిన యువకుడు రక్తపు మడుగులో ఉన్న లావణ్యను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన స్థానికులు.పరారీలో ఉన్న మాధవరావు.

# లోకమాత అహల్యాబాయి హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా గజ్వేల్‌లో వాలీబాల్ క్రీడా పోటీలు

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,24,(నగర నిజం): లోకమాత అహల్యాబాయి హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా సామాజిక సమరసతా వేదిక ఆద్వర్యంలో గజ్వేల్ లో మండల స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు ఈ నెల అనగా మే 30 శుక్రవారం రోజున హౌసింగ్ బోర్డు కాలనీ లోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో గల వాలీబాల్ కోర్ట్ లో నిర్వహించబడును. మే నెల 31 వ తేదీ రోజున ఉదయం 9-00 గంటలకు జరిగే అహల్యా బాయి జయంతి కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు ఇవ్వబడును. టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి టీం కు ప్రోత్సాహక బహుమతులు ఉంటాయి. కావున పాల్గొనదలచిన టీం లు మే 29 సాయంత్రం లోపు దిగువన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ లకు ఫోన్ చేసి నమోదు చేసుకోగలరు . మే 29 సాయంత్రం డ్రా లు తీయబడును. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆకుల నరేష్ బాబు ,గజ్వేల్ మండల వాలీబాల్ అధ్యక్షులు యం. రాజు యాదవ్ , సెక్రెటరీ కనకయ్య మరియు సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు సంతోష్, కన్నాయదవ్, వెంకట్, నవీన్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు. మొబైలు నెం. 9908383733, 9948108101, 9177398204.

# ఎస్ కె అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో 25న గాన మాధురి



ఖమ్మం: మే 24, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : ఎస్ కె అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ నెల 25న భక్త రామదాసు కళా క్షేత్రంలో తెలుగు , హిందీ మధుర గీతాల సినీ సంగీత గాన మాధురి ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు ఎస్ కె అంజాద్ పాషా తెలిపారు . ఈ కార్యక్రమానికి సాయి శ్రీ డెవలపర్స్ కన్స్ట్రక్షన్ బాద్యులు కమర్తపు శ్రీధర్ , ప్రముఖ న్యాయవాది జాబిశెట్టి పాపారావు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్ , కాంట్రాక్టర్ తిరుమల రావు లు ముఖ్య అతిధులుగా హాజరువుతున్నట్లు చెప్పారు . ఈ కార్యక్రమం లో మంగళగిరి సిద్ధ వైద్యులు , గ్రాండ్ మాస్టర్ రెడ్ బెల్ట్ జి.వెంకట నరసయ్య ను తమ సంస్థ తరపున సన్మానిస్తున్నట్లు పేర్కొన్నారు . జీ.రవీందర్ వ్యాఖ్యతగా వ్యవహరించే ఈ కార్యక్రమం లో గాయని గాయకులు అంజాద్ పాషా జనార్దన్ రావు జాఫర్ గణపతి రాజు ప్రకాష్ మాలతీ నాయుడు కీర్తన ఝాన్సీ తదితరులు తమ గానమాధురి తో అలరిస్తారని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉడెం శ్రీనివాస్ రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే,24,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని లక్ష్మణ్ గార్డెన్ లో ప్రజ్ఞాపూర్ పిఎసిఎస్ డైరెక్టర్ మారగాని మల్లేశం గౌడ్ కూతురి వివాహం లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడెం శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పొద్దుటూరి శేఖర్, వెంకటేష్ చారి ,నక్క రాములు గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# బీడీఎల్ కాలనీలో డ్రైనేజీ లీకై రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు పట్టించుకోని మున్సిపల్ అధికారులు





బడంగ్పేట్ మే 24 (నగర నిజం)బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 19 డివిజన్. బి డి ఎల్ కాలనీ లో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి మురుగు నీరు రోడ్ పై ప్రవహిస్తూ ఉంది. వర్షాకాలం మొదలు కావడంతో డ్రైనేజ్ పొంగి పొర్లి ఇళ్లలోకి మురుగు నీరు వస్తుంది. ఈ కారణంగా కాలనీ ప్రజలు దోమల బారిన పడి అనారోగ్యం పాలు అవుతున్నారనీ ఆవేదన చెందుతున్నారు. డ్రైనేజీ మురుగునీరు గురించి బడంగ్పేట్ మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పలితం లేదు ఇప్పటికైనా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి అని బి డి ఎల్ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# వివాహక వేడుకకు హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





ఖమ్మం: మే 24 ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు స్వర్గీయ ఐతం సత్యం మనవడు వివాహానికి వెళ్లి నూతన వధువరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణమరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,ఖమ్మం మెంబర్ ఆఫ్ పార్లమెంట్ శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి వర్యులు సంభాని చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో వారితో పాటు మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధ్ బాబు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త సీతారాములు,బెల్లం శ్రీనివాస్, రామసహయం అరవింద్ రెడ్డి భూక్యా.సురేష్ నాయక్ వెంకట నారాయణ సంఘాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాందేవ్ రావు ఆసుపత్రి సీఈవో డాక్టర్.యోబు జన్మదిన వేడుకలు

- **మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య.**



కూకట్పల్లి మే,24 : (నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని రాందేవ్ రావు ఆసుపత్రి సీఈఓ డాక్టర్.యోబు జన్మదిన వేడుకలు హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్స్,అన్ని విభాగాలకు చెందిన సిబ్బంది,కూకట్పల్లి జర్నలిస్టుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్.యోబు మాట్లాడుతూ నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాలకల్ గ్రామంలో అక్రమ నిర్మాణాలులకు వత్తాసు పలికిన కాలకల్ సెక్రెటరీ.

- **అక్రమ నిర్మాణాలకు వాత్సుపలిన సెక్రటరీ, జిల్లా పంచాయతీ అధికారి పై చర్యలు తీసుకోవాలి: ప్రజ సంఘాలు.**



మెదక్ బ్యూరో/నగర నిజం: మనహెూరాబాద్ : మెదక్ జిల్ల మనహెూరాబాద్ మండల్ కాలకల్ మేజర్ గ్రామపంచాయతీలో అక్రమాలు విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే కాలాకల్ గ్రామం సర్వేనెంబర్ 307/4 లో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ 1210 గజాలు ఉండగా, ఆ సర్వేనెంబర్ బదులు 309 సర్వే నంబర్లు అక్రమ నిర్మాణం సెల్లార్ను కొందరు గ్రామస్తులు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, 309 సర్వే నంబర్లు లో కొందరు జి ప్లస్ టు పర్మిషన్ ఉండ జి ప్లస్ త్రీ పర్మిషన్ నిర్మించడం జరిగిందని అక్రమ నిర్మాణాలపై కాలాకల్ సెక్రటరీ లోపాయి కారు పందాలు కుదుర్చుకొని అక్రమ కట్టడాలకు మద్దతు నిలుపుతుందని పలువురు ప్రజా సంఘాలు మీడియాతో వాపోయాయి. ఇప్పటికైనా కాలాకల్ సెక్రటరీ అక్రమ పర్మిషన్లు భాగవతంపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఏసీబీ , ఇంటలిజెన్స్ అధికారులు లు ఎంక్వేరీ నిర్వహించి అక్రమాలకు పాల్పడుతున్న , డిఎల్పిఓ, డిపిఓ పై చర్యలు తీసుకోవా తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో నాలుగు సార్లు ఫిర్యాదు అందజేసినప్పటికీ నిమ్మకు నీరు ఎత్తకుండా చర్యలు తీసుకోకపోవడం పై అక్రమార్కులకు చేతులు కలపటం పై చర్యలు తీసుకోవాలని వాపోయారు.

# ఉద్యమ జర్నలిస్టులకు సరైన గౌరవం దక్కాలి

- **తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలు**
- **ఈ నెల 31న చలో హైదరాబాద్**
- **గుట్టలో పోస్టర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టిపర్తి భాస్కర్**



యాదగిరిగుట్ట మే 24 : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో జర్నలిస్టుల పాత్ర అత్యంత గొప్పదని, ఉద్యమ జర్నలిస్టులకు సరైన గౌరవం, గుర్తింపు ఇవ్వాలని టీయూ డబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టిపర్తి భాస్కర్ అన్నారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నెల 31 న చలో హైదరాబాద్ అంటూ ఆయన పిలుపునిచ్చారు. ఫోరమ్ రజతోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు.

- **తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత జర్నలిస్టులదే**

తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అంటూ నినదించి తెలంగాణను సాకారం చేసిన ఘనత జర్నలిస్టులకు దక్కిందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ అన్నారు.

# అనిశా అధికారులకు పట్టుబడిన మెదక్ జిల్లా లోని శంకరంపేట (ఎ) మండల ఇంచార్జ్ మండల పరిషత్తు అభివృద్ధి అధికారి, - విఠల్ రెడ్డి.



పెద్ద శంకరంపేట్: వివరాల్లోకి వెళ్తే శంకరంపెట్ ఏ లో ఫిర్యాదుధారునికి సీసీ కాలువ నిర్మాణానికి సంబంధించి మంజూరయిన ఒక లక్ష తొంబై అయిదువేల ఏడువందల నలభై ఏడు వేల రూపాయల చెక్కును అందించడానికి" అధికారికంగా సహాయం చేసేందుకు అతని నుండి పదిహేను వేల రూపాయల లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన మెదక్ జిల్లా లోని శంకరంపేట (ఎ) మండల ఇంచార్జ్ మండల పరిషత్తు అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి - విఠల్ రెడ్డి.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి లక్ష పుష్పార్చన





యాదగిరిగుట్ట మే 23 : తెలంగాణ తిరుపతి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో శుక్రవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానాలయ ముఖ మండపంలో శాస్త్రోక్తంగా అతి వైభవం గా శ్రీ స్వామి వారికి, అమ్మ వారికి లక్ష పుష్పార్చన నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో శ్రీ ఆండాళ్ అమ్మవారికి ఉంజల్ సేవ మహెూత్సవం నిర్వహించారు. ఇదిలా ఉండగా శ్రీ స్వా మి వారి రోజువారీ ఆదాయం లో భాగంగా శుక్రవారం 32,77,444/- రూపాయలు సమకూరింది. శ్రీ స్వామి వారికి 1500మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

కళ్యాణ కట్ట 75,000/- ,ప్రధాన బుకింగ్. 1,90,700/-,
కైంకర్యములు 9,002/- ,
సుప్రభాతం. 13,000/-,
బ్రేక్ దర్శనం. 1,93,200/-,
వ్రతాలు 1,97,600/-,
వాహన పూజలు 11,300/-,
దర్శనం 4,05,000/-
ప్రచారశాఖ 14,050/-,
పాతగుట్ట 38,900/-,
కొండపైకి వాహన ప్రవేశం 4,04,000/-,యాదఋషి నిలయం 1,17,170/-,సువర్ణ పుష్పార్చన 58,600/-, శివాలయం 15,500 /- ,
శాశ్వత పూజలు. పుష్కరినీ 900/-,
ప్రసాదవిక్రయం ద్వారా 12,85,540/-,లాకర్స్ 300/- ,అన్నదానం 1,70,081/-, లీజెస్ 53,100/- ,
ఇతరములు. 24,501/- రూపాయలు గా ఉన్నాయి.

# తాండూరు నిరుద్యోగ యువతకు ఉత్తమ భవిష్యత్తు అందించడమే ధ్యేయం

- **29న మెగా జాబ్ మేళా...**
- **మెగా జాబ్ మేళాను నేతలు జయప్రదం చేయాలి...**
- **సమావేశంలో తాండూర్ బుయ్యని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



నగరనిజం తాండూర్ ప్రతినిధి మే 24:తాండూరు నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉత్తమ భవిష్యత్తు అందించడమే ధ్యేయమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా తాండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మే 29న మెగా జాబ్ మేళా పోస్టర్ ను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకూ మెగా జాబ్ మేళా కొనసాగుతుందని వివరించారు. ఈజిఎంఎం వారి ఆధ్వర్యంలో సుమారు 50 కంపెనీల ప్రతినిధులు, 10వేల ఉద్యోగాలు యువతకు కల్పించనున్నట్లు తెలిపారు.పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్ చదివిన నిరుద్యోగులు పాల్గొనవచ్చునని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి నిరుద్యోగులు వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు.. స్థానిక నాయకులు యువతకు జాబ్ మేళాపై అవగాహనా చేయాలని పిలుపునిచ్చారు. తాను గతంలో కూడా పరిగిలో 3 వేల మంది ప్రభుత్వ ఉద్యో గాలకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగ యువకులకు బిఎంఆర్ కోచింగ్ సెంటర్ ద్వారా 100 రోజులు మంచి ఫ్యాకల్టీతో కోచింగ్ ఇచ్చానన్నారు. గత రెండు నెలల క్రితం ఫాక్స్ కాన్ కంపెనీ వారితో తాండూరు క్యాంప్ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించానని తేలిపారు.నియోజకవర్గంలో ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగం ఇచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, అన్ని వ్యాపార, కుల సంఘాల నాయకులు గ్రామాల్లో ఈ జాబ్ మేళా గురించి యువతి, యువకులకు వివరించి విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సొంత ప్రోగ్రాం అనుకుని, అందరికి ఉద్యోగం వచ్చే విధంగా పత్రిక, మీడియా సోదరులు కూడా కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల, మండలాల అధ్యక్షులు గోపాల్, జర్నప్ప, నర్సిములు, ప్రజాప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం
25 ఆదివారం,మే,2025

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్.



షాద్నగర్ ప్రతినిధి మే 24 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగుర్ వినాయక గార్డెన్ లో చేగుర్ గ్రామానికి చెందిన తుగ్గడం రామసామి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ , మంకల శ్రీశైలం , నేరటి రవి ,బండి రమేష్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ చారి, మీడియా ప్రతినిధులు బాలు , జనార్దన్ , నూర్ ,రవి , వీరేందర్ గౌడ్ , భాస్కర్ గౌడ్ పబ్బే రవి, రాఘవేందర్ గౌడ్ , గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా యాత్రలో పాల్గొన్న బిజెపి శ్రేణులు




చౌటుప్పల్ మే 24 (నగర నిజం) : ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసి పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ తలపెట్టిన తిరంగా యాత్రలో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి , మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య , కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేష్ యాదవ్,గుజ్జుల సురేందర్ రెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి కట్ట కృష్ణ , రమణ గోని దీపిక,మునగాల తిరుపతిరెడ్డి, రీక్కల సుధాకర్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, ఉడుగు వెంకటేశం గౌడ్, కడారి ఐలయ్య, తడక సురేఖ, గోశిక నీరజ,ఆలే చిరంజీవి, శాగ చంద్రశేఖర్ రెడ్డి, దిండు భాస్కర్ పబ్బు వంశీ ,నూనె మాధవి, పబ్బతి శేఖర్ , తోకల సాయికుమార్, ఒరగంటి భాను ప్రకాష్, బుడ్డా సురేష్,యాస అశోక్ రెడ్డి బర్మా నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ కె. నర్సింహా రెడ్డి




చౌటుప్పల్ మే 24 (నగర నిజం) : ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమం లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో మొక్కలు నాటి సంరక్షించే భాద్యత తీసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కె. నరసింహారెడ్డి సూచించారు. మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్, భారత ప్రభుత్వం ప్రారంభించిన "ఏక్ పేడ్ మా కే నామ్" క్రింద మాతృ మూర్తులకు ఘనమైన నివాళి అర్పించేందుకు ఈ కార్యక్రమం ప్రారంభించటం జరిగిందని కమిషనర్ తెలిపారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వస్తున్నటువంటి మార్పులను తట్టుకునేందుకు, పట్టణాల్లో పెరుగుతున్న వేడిని తగ్గించేందుకు, బ్లూ గ్రీన్ మౌలిక సదుపాయాలను పెంపొందించేందుకు అమృత మిత్ర కార్యక్రమం క్రింద మహిళా సంఘాల సభ్యుల చేత "ఉమెన్ ఫర్ ట్రీస్" కార్యక్రమం ప్రారంభించబడింది.అనిమొదటి దశలో మున్సిపల్ అధికారులు , అమృత మిత్రలు లేదా సంఘ సభ్యులు పట్టణాలలో గుర్తించినటువంటి చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, ఓపెన్ ప్లేసులు, పార్కులు ఎక్కడైతే మొక్కలు నాటుటకు అనువుగా ఉంటుందో ఆ స్థలాన్ని గుర్తించడం జరుగుతుంది. రెండవ దశలో జూన్ 5 వ తేదీ నుండి ఆగస్టు 31 తేదీ వరకు గుర్తించబడిన స్థలాలలో అమృత మిత్రుల చేత చెట్లు నాటడం వాటిని సంరక్షించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. అని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డి ఈ రాములు, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, టీఎంసీ కవిత, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. రేణు కుమార్ , సునిల్ , కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సంఘాల సభ్యులు పాల్గొనడం జరిగింది.

# గులాబీ గూటిలో కోవర్టులున్నారు -కల్వకుంట్ల కవిత

- కేసీఆర్ దేవుడన్న కవిత
- కేసీఆర్ చుట్టూ దయ్యాలు చేరాయని మండిపాటు
- రెండు వారాల క్రితం బాపుకు లేఖ రాసిన మాట వాస్తవమేనని అంగీకారం
- లీకు వీరులు ఎవరో ప్రపంచానికి తెలియాలన్న కవిత
- అమెరికా నుండి కుటుంబ సమేతంగా హైదరాబాద్ చేరుకున్న కల్వకుంట్ల కవిత
- శంషాబాద్ విమానాశ్రయంలో కవితకు ఘన స్వాగతం




రాజేంద్రనగర్, మే 24(నగరనిజం ప్రతినిధి):గులాబీ పార్టీలో కుట్రలు... కుతంత్రాలు కొనసాగుతున్నాయని, కొందరు దయ్యాల మాదిరి కేసీఆర్ ను చుట్టుముట్టి పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఆరోపించారు. పార్టీలో కోవర్టులు ఉన్నారని ఆరోపించిన కవిత.... కోవర్టులను బయటికి పంపిస్తేనే పార్టీ మనుగడ సాగిస్తుందని అభిప్రాయపడ్డారు.పార్టీలోని నాయకులంతా అంతర్గతంగా మాట్లాడుతున్న విషయాలపైనే తాను కేసీఆర్ కు లేఖ రాశానని అంగీకరించిన కవిత.... రెండు వారాల క్రితం తాను రాసిన లేఖను లీకు చేసిన లీకు వీరులెవరో ప్రపంచానికి తెలియాలని కవిత డిమాండ్ చేశారు. మరోవైపు కేసీఆరే తమ నాయకుడని ఆమె తేల్చి చెప్పారు. అమెరికా పర్యటన ముగించుకొని భర్త కుమారుడితో కలిసి శుక్రవారం రాత్రి కల్వకుంట్ల కవిత హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్ చేరుకున్న కవితకు శంషాబాద్ విమానాశ్రయంలో పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడిన కల్వకుంట్ల కవిత.... కేసీఆర్ కు తాను రాసిన లేఖ బహిర్గతం కావడంలో కుట్ర దాగి ఉందని ఆరోపించారు. కొందరు స్వార్థ నాయకులు కేసీఆర్ చుట్టూ దయ్యాల మాదిరిగా చేరి పార్టీని నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన కవిత.... ఈ నేపథ్యంలోనే పార్టీ లోని నాయకుల అభిప్రాయాలను ప్రస్తావిస్తూ తాను రెండు వారాల క్రితం కేసీఆర్ కు లేఖ రాశానని అంగీకరించారు. లేఖ రాయడంలో వ్యక్తిగత ఎజెండా లేదన్న కవిత... ముమ్మాటికి తమ నాయకుడు కేసీఆరేనని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ తమకు దేవుడిలాంటి వారని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్ సారధ్యంలోనే తెలంగాణ అభివృద్ధి సాధిస్తుందన్నారు.అయితే రెండు వారాల క్రితం తాను రాసిన లేఖను బహిర్గతం చేయడంలో కుట్రలు దాగి ఉన్నాయని, కుట్ర దారులు ఎవరో బట్టబయలు కావాలని కవిత డిమాండ్ చేశారు. లేఖ రాయడంలో తన వ్యక్తిగత ప్రయోజనాలు ఏమీ లేవన్నారు.మరోవైపు లేఖను లీకు చేసిన లీకు వీరులెవరో అందరికీ తెలుసని కవిత బాంబు పేల్చారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా కేసీఆర్ నాయకత్వంలోనే గులాబీ పార్టీ ముందుకు సాగుతుందని ఆమె తేల్చి చెప్పారు. పార్టీలో కుట్రలు చేస్తున్న కోవర్టులను పక్కకు తప్పిస్తేనే గులాబీ పార్టీ బాగుపడుతుందని కవిత అభిప్రాయపడ్డారు. మరోవైపు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై మీడియా సంధించిన ప్రశ్నలకు కవిత జవాబు దాటవేశారు.

- సీఎం సీఎం అంటూ అభిమానుల నినాదాలు

మరోవైపు అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న కల్వకుంట్ల కవితకు శంషాబాద్ విమానాశ్రయంలో అభిమానులు కార్యకర్తలు అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. కవితలు చూడగానే జై కవితక్క... సీఎం..సీఎం అంటూ నినదించారు. విమానాశ్రయానికి కార్యకర్తలు భారీగా తరలిరావడంతో వారిని అదుపు చేయడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. కవిత హైదరాబాద్ రాక నేపథ్యంలో విమానాశ్రయంలో గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. స్థానిక పోలీసులకు తోడు సీఐఎస్ఎఫ్ బలగాలు, జీఎంఆర్ రక్షా సిబ్బంది గట్టి భద్రతా చర్యలు చేపట్టి గట్టి భద్రత మధ్యన కవితను హైదరాబాద్ కు తరలించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

- ఎమ్మెల్యే మేఘ రెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం మే 24వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం నాడు ఆహ్వాన మేరకు పలు వివాహాది శుభకార్యాలకు నూతన వధూవరులను ఆశీర్వదించారు..నాగవరం లోని రాజరాజేశ్వరి ఆలయాన్ని సందర్శించినయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారుజి గార్డెన్ లో నిర్వహించిన చీర్ల లక్ష్మన్న కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారుకార్యక్రమంలో వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ అండగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన

- ఎమ్మెల్యే మేఘ రెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం మే 24 హైదరాబాద్ లో నివసిస్తున్న వనపర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు శుక్రవారం నాడు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హైదరాబాదులోని తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుతుందని ఆయన పేర్కొన్నారునిరుపేద కుటుంబాలకు ఈ ముఖ్యమంత్రి సహాయనిది ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు

# రైతులకు 50 శాతం రాయితీ అందిస్తున్న ప్రజా పాలన ప్రభుత్వం






- జీలుగా విత్తనాల పంపిణి చేసిన
- డి సి సి బి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్

వనపర్తి జిల్లా: నగర నిజం మే 24 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు) వనపర్తి జిల్లా పానుగల్ సింగిల్ విండో కార్యాలయం లో శుక్రవారం నాడు 50శాతం రాయితీ పై ప్రభుత్వం అందిస్తున్న జీలుగా విత్తనాలను డి సి సి బి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ పంపిణి కార్యక్రమంను ప్రారంభించారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమం లో ఏ వో రాజవర్ధన్ రెడ్డి, సీ ఈ వో భాస్కర్ గౌడ్. మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి.మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి. కాంగ్రెస్ పార్టీ నాయకులు. భాస్కర్ యాదవ్. రాము యాదవ్. సింగల్ విండో వైస్ చైర్మన్ బాలయ్య. సింగల్ విండో డైరెక్టర్ సాయి ప్రసాద్ గౌడ్. బ్రహ్మయ్య. రామ్ చందర్ నరేందర్ గౌడ్. ఇలియాస్.మహేష్ నాయుడు. సింగోటం. మన్యం. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ వాడితే కఠిన చర్యలు

- వాటిని ఉపయోగిస్తే వచ్చే సమస్యలపై ప్రజలకి అవగాహన
- తాండూర్ ఎక్సైజ్ సిఐ కే.శ్రీనివాస్



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 24::యువత గంజాయి, డ్రగ్స్ వాడితే కఠిన చర్యలుచేపట్టడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా తాండూర్ ఎక్సైజ్ సిఐ కే.శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రంగారెడ్డి డివిజన్ దశరథ్, జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ కే.విజయ భాస్కర్ ఆదేశాలతో. .ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ పర్యవేక్షణలో శుక్రవారం తాండూర్ పట్టణంలోని పాత తాండూరు, విలియం మూన్ మైదానం, ఇందిరానగర్, రాజీవ్ కాలనీలో యూత్, స్థానిక ప్రజలతో డ్రగ్స్, గంజాయి సేవించడం వల్ల సమస్యలపై ప్రజలకి అవగాహనా కల్పించారు. "గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం' అంటూ యువత, ప్రజలకు ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు. అదేవిదంగా వాటి వల్ల వచ్చే అనర్థాలపై, సమస్యలను వివరించారు. యువత చదువు, క్రీడలు తప్పా ఇంకో ఆలోచన దరికి చేరనీయొద్దన్నారు. యువత గంజాయి మత్తులో జీవితాలు నాశనం చేసుకుని కుటుంబాలకు శోకం మిగిల్చవద్దని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో తాండూర్ ఎక్సైజ్ సిఐతో పాటు పెద్దేముల్, పట్టణ ఎక్సైజ్ ఎస్ఐలు ఎండి.నిజాముద్దీన్, సి.రవికుమార్, ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చిన

- దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి (జి ఎం ఆర్)





దేవరకద్ర: నగర నిజం మే 24 (ఎర్రమను బాలరాజు)దేవరకద్ర నియోజకవర్గం లో శుక్రవారం నాడు పలు కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది చిన్న చింతకుంట మండలం చిన్న వడ్డేమాన్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మీ కాంత్ రెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అనంతరం ఇటీవల అనారోగ్యంతో ఆపరేషన్ అయిన బోయ గోవింద్ ని మరియు బోయ సువర్ణ గార్లను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే జియంఆర్ తదనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వడ్ల పెద్ద లింగన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే జియంఆర్ ఆయనతోపాటు కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం
తెలుగు దిన పత్రిక
25 ఆదివారం,మే,2025

## -బడి... గుడి అభివృద్ధికి పాటుపడుదాం -
## సరస్వతి విద్యాపీఠం ప్రాంత సేవ ప్రముఖ విద్వాన్ రెడ్డి

- శంషాబాద్ సరస్వతి శిశు మందిర్ స్కూల్ రోడ్డు వివాదం పై స్థానిక నేతలతో సమావేశమైన విద్వాన్ రెడ్డి
- వివాదం పరిష్కారం కోసం కృషి చేసిన చక్రధర్ రెడ్డిని అభినందించిన విద్వాన్ రెడ్డి





రాజేంద్రనగర్, మే 24(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ రోడ్డు వివాదం నేపథ్యంలో బడి, గుడి అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేద్దామని శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రాంత సేవ ప్రముఖ, స్కూల్ కరస్పాండెంట్ విద్వాన్ రెడ్డి పిలుపునిచ్చారు. చిన్నపాటి భేదాభిప్రాయాల కారణంగా స్కూల్ రోడ్డు విషయంలో వివాదం చోటుచేసుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు రోడ్డు సమస్యపై తలెత్తిన వివాదాన్ని పరిష్కరించడానికి కృషి చేసిన కూచిరెడ్డి చక్రధర్ రెడ్డి అలియాస్ రాజు ను విద్వాన్ రెడ్డి అభినందించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ స్కూల్ కు వెళ్లే దారిని కబ్జా చేశారంటూ ఇటీవల స్కూల్ సిబ్బందితో పాటు స్థానిక నేతలు శంషాబాద్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం మీడియాలో రావడంతో ఇరు వర్గాల మధ్యన రాజీ ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇందుకోసం స్థానిక నాయకుడు చక్రధర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని అటు ఆర్యవైశ్య సంఘం నేతలు, ఇటు శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ సిబ్బంది మధ్యన రాజీ ప్రయత్నాల కోసం కృషి చేశారు. ఈ మేరకు ఇప్పటికే పలుదపాలుగా చర్చలు జరిపారు. తాజాగా శుక్రవారం నాడు చక్రధర్ రెడ్డి మరోసారి చేసిన రాజీ ప్రయత్నాలు ఓ కొలిక్కి వచ్చాయి. ఈ మేరకు శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత సేవ ప్రముఖ స్కూల్ కరెస్పాండెంట్ విద్వాన్ రెడ్డి, శంషాబాద్ సరస్వతి శిశు మందిర్ స్కూల్ కమిటీ సభ్యులు చింతల హనుమంతరావు, ప్రభు, శ్యామ్, జ్ఞానేశ్వర్, కొత్త శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, కళ్లెం సందీప్ గౌడ్, కిరణ్ యాదవ్, శీలం ఆంజనేయులు, విజయరావ్, రాజు రెడ్డి తదితరులతో కలిసి సమస్య పరిష్కారం కోసం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత సేవ ప్రముఖ విద్వాన్ రెడ్డి....చిన్నపాటి భేదాభిప్రాయాల కారణంగానే అటు స్కూల్ ఇటు ఆలయం మధ్యలో ఉన్న రోడ్డు విషయంలో వివాదం చోటు చేసుకుందని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో స్కూల్ రోడ్డు సమస్య విషయంపై ఆర్యవైశ్య సంఘం పై స్కూల్ సిబ్బందితో పాటు ఇతర నాయకులు చేసిన విమర్శలపై అవసరమైతే క్షమాపణలు చెప్పడానికి సిద్ధమని ప్రకటించారు. మరోవైపు సరస్వతి శిశు మందిర్, ఆర్యవైశ్య సంఘం మధ్యన ఏర్పడ్డ వివాదాన్ని పరిష్కరించడానికి కృషి చేసిన కమిటీ సభ్యుడు చక్రధర్ రెడ్డిని విద్వాన్ రెడ్డి అభినందించారు. సమస్య పరిష్కారమైన నేపథ్యంలో అటు బడి, ఇటు గుడి అభివృద్ధి కోసం అందరం సమిష్టిగా కృషి చేద్దామని విద్వాన్ రెడ్డి సలహా ఇచ్చారు.

- **విద్యార్థుల భవిష్యత్తు కోసమే రాజీమార్గం -చక్రధర్ రెడ్డి**

మరోవైపు శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొనే తాను సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేసినట్లు చక్రధర్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే వివాదానికి పులిస్టాప్ పెట్టడానికి ఇరు వర్గాలతో సంప్రదింపులు, చర్చలు జరపడం జరిగిందని, చర్చలు సామరస్య పూర్వకంగా జరగడం సంతోషంగా ఉందన్నారు. సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన విద్వాన్ రెడ్డి తో పాటు స్కూల్ కమిటీ సభ్యులందరికీ చక్రధర్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

## ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి..



- ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలి
- కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య

నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 24: మావోయిస్టు జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు, బూటకపు ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ చేపట్టాలని, ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడులను వెంటనే నిలిపివేయాలని కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్ చేశారు.ఈ. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బూటకపు హత్యలు చేసి ఆదివాసి అమాయక ప్రజలను , మావోయిస్టు నాయకులను ఆపరేషన్ కగారు పేరుతో సుమారు 500 మంది పైగా ఎన్కౌంటర్ల పేర్లతో మారణ కాండ సృష్టిస్తూ దేశంలో రాజ్యాంగపు హక్కులను కాల రాస్తున్న ప్రభుత్వ చర్యలను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు.

## 100 డ్రీమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ 1: భోజనం ప్రారంభించిన

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి





జడ్చర్ల: నగర నిజం మే 24 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)జడ్చర్ల నియోజకవర్గంలోబాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 100 డ్రీమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సూక్తం ఒక్క రూపాయికే భోజనం ప్రారంభోత్సవనికి శుక్రవారం నాడు ముఖ్య అతిథులుగా హాజరై ఒక రూపాయి భోజన పథకాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ 100 డ్రీమ్స్ ఫౌండేషన్. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నిరుపేదలకు ఈ పథకం ఎంతో మంది కి ఆకలి తీరుస్తుందని అన్నారు 100 డ్రీమ్స్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినందుకు అభినందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ సిబ్బంది ఎమ్మెల్యే తో పాటు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేశంపేట మాజీ ఎంపీపీ ఎలాగమోని రవీందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్, సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్





షాద్నగర్ ప్రతినిధి మే 24 నగర నిజం నందిగామ మండల పరిధిలో చేగూరు గ్రామం, గ్రామానికి చెందిన తుగూడెం సువర్ణ రామస్వామి కూతురు దీపిక వివాహం వినాయక గార్డెన్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన కేశంపేట మండల మాజీ కేశంపేట ఎంపీపీ వై రవీందర్ , మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈటా గణేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ చేగుర్ సింగిల్ విండో చైర్మన్ గొర్లపల్లి అశోక్ ,కొత్తూర్ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ ,బండోనిను గూడ మాజీ సర్పంచ్ జట్ట కుమార్ ,బుగ్గొని మాజీ సర్పంచ్ బండిలి రాజుగారు,మరియు చేగూర్ ఉమ్మడి గ్రామ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో జరిగిన మిస్ తెలంగాణ పోటీలలో మిస్ రేడియన్స్ లుక్ ఆఫ్ తెలంగాణ



మెదక్ బ్యూరో/నగర నిజం సిద్దిపేట 24 మే 2025..హైదరాబాదులో జరిగిన మిస్ తెలంగాణ పోటీలలో మిస్ రేడియన్స్ లుక్ ఆఫ్ తెలంగాణ మిస్ ఫోటోజెనిక్ విభాగంలో విజేతగా నిలిచిన జిల్లాలోని అక్బర్ పేట్-భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన యువతి తుమ్మల ఆర్తిని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి శాలువాతో సన్మానించి బహుమతి అందజేశారు. భవిష్యత్తులో ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించి జిల్లా ప్రతిభను చాటాలని ఆల్ ద బెస్ట్ తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు.

## సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ సమీక్షా





మెదక్ బ్యూరో/నగర నిజం సిద్దిపేట 24 మే 2025ముందుగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జిల్లాలో ఇప్పటి వరకు 12339 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే 2025-26సంవత్సరానికి గాను 6500ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఇప్పటివరకు 1612 ఎకరాలు 456 మంది రైతులను గుర్తించడం 209 రైతుల నుండి 661.5 ఎకరాల డిడి కలెక్షన్ జరిగిందని జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట 674 టన్నుల గెలలు కటింగ్ చేసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట లో ఉన్న ఫ్యాక్టరీ పంపినట్లు తెలిపారు.

- **ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....**

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 6500ఎకరాల లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి. అలాగే 300 కోట్ల తో నిర్మాణం చేపడుతున్న ఆయిల్ పాం కర్మాగారం సైతం అతి త్వరలో పూర్తి అవుతుందని అన్నారు. ఇది వరకు నిర్వహించిన సమావేశానికి ఈ రోజు కి పనుల్లో చాలా ప్రోగ్రెస్ వచ్చిందని అధికారులను అభినందించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలి. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలి. రైతులకు ఆయిల్ ఫాం గుర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను మరియు ఆయా పంటలను క్షేత్ర స్థాయిలో విక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు.ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే పక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి. మీ మండలాలోని పనిలో వెనకబడిన క్లస్టర్ల ను రోజువారీ పర్యవేక్షణ చేసి ఆయా క్లస్టర్ లలో రైతులతో వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు మీటింగ్ లు పెట్టాలి.పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. ప్రోగ్రెస్ తక్కువ ఉన్న క్లస్టర్ లలో ఈ సీజన్ పంట పూర్తైన తర్వాత రైతులను గుర్తించాలి. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రేడ్ కార్పొరేషన్ అధికారులు అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అదికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో టీజీ ఆయిల్ ఫెడ్ ఓఎస్ డి(ప్లాంటేషన్) కిరణ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫెడ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి గర్భం దాల్చిన బాలిక



మేడ్చల్, మే 24 (నగర నిజం): మేడ్చ ల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని మేడ్చల్ మున్సిపాలిటీకి చెందిన గిర్మా పూర్ గ్రామంలో తలారి శ్రీకాంత్ అను వ్యక్తి కి కూతురు వరస అయినా బాలిక(13)పై లైంగిక దాడి చేయగా గర్భం దాల్చింది. పోలీసుల కథనం ప్రకారం ఒ మహిళ శ్రీకాంత్ అనే వ్యక్తిని 8 ఏళ్ల క్రితం రెండో వివాహం చేసుకుంది. ఆ మహిళకు అప్పటికే ఒక కూతురు ఉంది. తండ్రిగా చూ సుకోవాల్సిన వ్యక్తి ఆ బాలికపై కన్నేశాడు. జనవరిలో ఆ బాలికపై లైంగిక దాడికి పాల్ప డ్డాడు. ఎవరికైనా చెబితే చంపుతానని బెది రించాడు. దీంతో భయపడి పోయిన బాలిక ఎవరికి చెప్ప లేదు. అప్పటినుండి చాలాసార్లు బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. తేదీ 21.5.2025 రోజున అనారోగ్యం పాలైన అయినా బాలిక కడుపులో నొప్పి వస్తుంది తల్లితో చెప్పింది వెంటనే తల్లి పట్టణంలోని ఆసుపత్రికి తీసుకెళ్లింది. ఆసుపత్రిలో పరీక్షలు చేయగా బాలిక గర్భవతి అని తేలింది. దీంతో తల్లి, అత్తమ్మ బాలికను అడగగా జరిగిన సంఘటనను చెప్పింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీకాంత్ ఆస్పత్రి వద్ద మరోసారి ఈ విషయం బయటకు వస్తే చంపేస్తానంటూ బాలికను బాలిక తల్లిని బెదిరించడంతో శ్రీకాంత్ పై మేడ్చల్ పోలీస్ స్టేషన్లో 22.5.2025 రోజున బాలికతో పాటు తల్లి కలిసి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న మేడ్చల్ పోలీసులు నిందితుడు శ్రీ కాంత్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## అత్వెలిలో విద్యుత్ ఘాతుకానికి గురై వ్యక్తి మృతి



మేడల్ 24 ( నగర నిజం) విద్యుదాఘాతానికి గురై ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ మృతిచెందిన ఘటన మేడ్చల్. పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్వెల్లిలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మేడ్చల్ మున్సి పాలిటీ అత్వెల్లికి చెందిన దుందిగళ్ల లింగం( 53) ప్రైవేట్ ఎలక్ట్రిషియన్. శుక్రవారం అత్వేల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం పక్కన ప్రవేట్ వెంచర్ గా అభివృద్ధి చేస్తున్న స్థలంలో ఉన్న తాత్కాలిక నివాసాలకు కరెంట్ రాకపోవడంతో వెంచర్ సంబంధికులు ఫోన్ చేయగా. లింగం మీటర్ వద్ద కు వచ్చి పరిశీలించిన అనంతరం త్రీఫేజ్ కరెంట్ కు ఒక ఫేజ్ కరెంట్ రావడం లేదని గుర్తించాడు. ఆ స్థలం ప్రహరీకి అనుకుని ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద త్రీఫేజ్ కోసం కనెక్షన్ ఇవ్వాలని ట్రాన్స్ఫార్మర్ పైకి ఎక్కాడు. గతంలో తనకు విద్యుత్ శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసిన అనుభవం ఉన్న కారణంగా ఎలాంటి జాగ్ర త్తలు తీసుకోలేదు. కనెక్షన్ ఇస్తుండగా కాలుకు విద్యుత్ తీగ తగిలి విద్యుదాఘాతానికి గురయ్యాడు. సమాచారం అందుకున్న విద్యు త్ శాఖ రూరల్ ఏఈ మౌలాలీ ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరా నిలిపివేయించారు. ఏఈ మౌలాలీని ఘటన గురించి వివరణ కోరగా ఉదయం ట్రాన్స్ఫార్మర్ వద్ద మరమ్మతు చేస్తుంటే కరెంట్ ట్రిప్పయి విద్యుత్ సరఫరా పోయిందన్నారు. తమ సిబ్బంది వచ్చి ఫ్యూజ్ వేసి, ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఎలాంటి పనులు చేయవద్దని లింగంను హెచ్చరించినట్టు తెలి పారు. అయినా ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వచ్చి విద్యుత్ మరమ్మతులు చేస్తూ విద్యుదాఘాతానికి గురయ్యాడని తెలిపారు. లింగం విద్యుదాఘాతానికి గురి కాగానే మరమ్మతు పనుల కోసం పిలిచిన వారు ఘటనా స్థలం నుంచి పరారైనట్లుగా తెలిసింది. ఇట్టి విషయం పై సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లుగా తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

- 66 గజాల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలి
- లబ్ధిదారులు ఏ ఒక్కరికీ లంచం ఇవ్వొద్దు
- పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- దసరా నాటికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- 441 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల అందజేత



ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) : దసరా నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకోవాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. యాచారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 441 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను శుక్రవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదోడి సొంతింటి కల నెరవేరుతుంటే సంతోషంగా ఉందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అంధించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడిపై వంటగ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకునప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎవరైనా ఇబ్బంది పెడితే నేరుగా తమకు ఫోన్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం విడతల వారీగా రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని చెప్పారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా అందిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 20 వేల ఇళ్లు నిర్మిస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. కేవలం 66 గజాల్లోనే ఇంటి నిర్మాణం ఉండాలన్నారు. లబ్ధిదారులు ఇళ్లను 45 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. మంజూరు పత్రాలు అందుకున్న వారు ప్రభుత్వ నిబంధన ప్రకారం నిర్మాణం చేపట్టాలని కోరారు. దసరా నాటికి పూర్తి చేసి, గృహ ప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఎంపీడీఓ శైలజ, తహశీల్దార్ అయ్యప్ప, ఏఓ రవినాత్, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఏసీపీ రాజు, పంచాయితీ అధికారి శ్రీలత, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మస్కు నర్సింహ, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

- ప్రతి మహిళా అక్షరాస్యత కలిగి ఉండాలి
- రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి
- యాచారంలో క్రెటిన్ టైలరింగ్ శిక్షణా కేంద్రం ప్రారంభం



ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) : మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక ప్రగతి సాధించాలని రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. మహిళకు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలో నేరెళ్ల స్వరూప లక్ష్మి ప్రకాష్ లు ఏర్పాటు చేసిన మహిళా సాధికారత కుట్టు మిషన్లను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళల ఆర్థిక ప్రగతికి ఎన్నో రకాల రుణాలను అందిస్తోందని తెలిపారు. ప్రతి మహిళా అక్షరాస్యతను కలిగి ఉండాలన్నారు. మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలన్నారు. ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. కుట్టు మిషన్లను మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జానయ్య, యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వండి

- గ్రామాలలో కాంగ్రెస్ నాయకులదే హవా
- పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి
- యాచారం మాజీ జెడ్పీటీసీ కందుకూరి రామచంద్రయ్య



ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు సరైన నిబంధనలు పాటించి నిజంగా ఇల్లు లేని పేదవాళ్ళను గుర్తించాలని యాచారం మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందుకూరి రామచంద్రయ్య కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో నిజమైన నిరుపేదలకు ఇల్లు లేని వారందరికీ సొంత ఇంటి స్థలం ఉండి ఇతరుల ఇండ్లల్లో అద్దెకు ఉంటున్న వారికి మొదటగా ప్రాధాన్యత కల్పించాలన్నారు. నిజమైన నిరుపేదలకు ఇండ్లు కేటాయించకుండా కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇండ్లను మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# 108 లో డెలివరీ తల్లి బిడ్డ క్షేమం



మహేశ్వరం మే 24 (నగరనిజం) :మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఫ్యాబ్సిటీ సమీపంలో జార?ండ్ రాష్ట్రానికి చెందిన భవితాదేవి దంపతులు బతుకుదెరువు కోసం వలస వచ్చారు. శుక్రవారం భవిత దేనికి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు, స్థానికంగా అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో కొత్తూరు నుండి ఫ్యాబ్ సిటీకి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది భవితను ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో పురిటినొప్పులు రావడంతో ఈఎంటి రామచంద్రయ్య పైలట్ గణేష్ చకచక్యంగా వ్యవహరించి భవిత దేవికి నార్మల్ డెలివరీ చేశారు. దీంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వారు తెలిపారు. అనంతరం స్థానిక మహేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించినట్లు వారు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- తుర్కయంజాల్ సహకార సంఘం డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి



ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని గుర్తు చేశారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో ఎక్కువ తూకం తూకం వేసి రైతులను మోసం చేయొద్దన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నవడ్లకు రూ.500 భోనస్ ప్రకటించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏ - గ్రేడ్ ధాన్యానికి రూ.2,320, బీ - గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికి రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు చెప్పారు. రైతులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ జనరంజక పాలన కొనసాగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొనసాగుతున్న ప్రజాపాలనను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. సంక్షేమాన్ని అడ్డుకుంటున్న పార్టీలను ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలకు ప్రజలే తగిన రీతిలో గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. రైతులంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు.

# నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపేందుకు టాస్క్ ఫోర్స్ బృందాల షురూ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ .






మెదక్ బ్యూరో/ నగర నిజం, 24 మే 2025శుక్రవారం కలెక్టరేట్ ప్రజావాణి సమా వేస హాల్ నందు పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఖరీఫ్ సీజన్ నకిలీ విత్తనాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై టాస్క్ ఫోర్స్ జాయింట్ సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్ ప్రారంభానికి ముందు క్షేత్రస్థాయిలో టాస్ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి విత్తన షాపులపై నిరంతర తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాలను అడ్డుకట్ట వేసి నాణ్యమైన విత్తనాలతో రైతులకు అందించి సమృద్ధిగా పంటలు పండించుకునేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పోలీస్ వ్యవసాయ శాఖ సమన్వయంగా విత్తన షాపులను తనిఖీ చేసినప్పుడు సర్టిఫికెట్, కంపెనీ లైసెన్స్, విత్తనాల నాణ్యత వీటన్నిటిని నియమ నిబంధనలను పరిశీలించాలన్నారు. ఏ ఒక్కటి సరిగా లేకపోయినా సంబంధిత పోలీస్ యంత్రాంగం వివిధ సెక్షన్ల ద్వారా కేసులు నమోదు చేయాలన్నారురైతులు సీజన్ ప్రారంభం అయినప్పుడు నుంచి వరి విత్తనాలు కొనుగోలుకై ఎక్కువ మొగ్గుచూపుతారని ప్రభుత్వం ద్వారా మంజూరైన సబ్సిడీ విత్తనాలను అందుబాటులో ఉంచుకోవాలని రైతులు దళాలను నమ్మి నకిలీ విత్తనాలను కొని మోసపోకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్ వ్యవసాయ శాఖల దేనిని వివరించారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు నకిలీలు వస్తాయని అప్రమత్తంగా ఉండాలన్నారుఅనంతరం అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగం నకిలీ విత్తనాలను అడ్డుకట్ట వేసేందుకు వ్యవసాయ శాఖ ద్వారా సమన్వయంతో పని చేస్తామని అన్నారు. గతంలో నమోదైన కేసుల వివరాలను కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్. నగేష్ జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, పోలీస్ యంత్రాంగం తరపున సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు

# పస్తాపూర్ సభాస్థ సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్

- బసవేశ్వరుడు సమాజంలో అణచివేతకు గురైన
- వారికి న్యాయం జరగాలని అందుకు వేదికగా అనుభవ మంటపాలు నిర్మించారు.
- మెదక్ పేరు తలచుకుంటే ఇందిరాగాంధీ గారు గుర్తుకు వస్తారు.
- ఇందిరమ్మ కు అండగా ఉన్న ప్రజలు మెదక్ జిల్లా ప్రజలు. మెదక్ జిల్లా అభివృద్ధి కి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుంది.





మెదక్ బ్యూరో/ నగర నిజం సంగారెడ్డి జహీరాబాద్ నిమ్జ్ భూ సేకరణ వేగవంతం చేశాం.భూ పరిహారం పెంచి రైతులకు అందించాం.
హుందాయి కార్ల ఉత్పత్తి సంస్థ కు 450 ఎకరాలను కేటాయించాం. నిమ్జ్ భూ సేకరణ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇండ్లు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశిస్తున్న.5,612 నిర్వాసిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం జహీరాబాద్ అభివృద్ధి కి స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారుల తో కలిసి కార్యాచరణ సిద్ధం చేస్తే నిధులు మంజూరు చేస్తాం నారాయణఖేడ్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించి నిధులు మంజూరు చేస్తా ప్రమాదాల నివారణకు జిల్లాలో ఉన్నజాతీయ రహదారులకు అవసరమైన చోట కేంద్రం సహాయంతో అండర్ పాస్ లు నిర్మిస్తాం సింగూర్ ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రదేశంగా అభివృద్ధి చేస్తాం. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుంది. రైతు మాఫీ , రైతు భరోసా పథకాలు అమలు చేస్తున్నాం.సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇస్తున్నాం.అమ్మ గారి ఇంటికీ వెళ్లాలన్న, అమ్మోరు దర్శనం చేసుకోవాలన్న నయా పైసా ఖర్చు లేకుండా మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం కల్పించాము.ఇప్పటి వరకూ 5,500 కోట్లు ఆడ బిడ్డల బస్సు ప్రయాణం కు నిధులు కేటాయించాం 5 ఏండ్ల లో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం. పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేశాం. 15 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టు బడుల్ని తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. చెరుకు రైతులు సహకారం సంఘం గా ఏర్పడిముందుకు వస్తే నిమ్జ్ లో స్థలం కేటాయించి చెరుకు కర్మాగారం ఏర్పాటుకు సహకారం అందిస్తాం.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం

- కేశంపేట్ తాజా మాజీ జెడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి



రంగారెడ్డి, మే 24 ( నగరనిజం ) : మృతి చెందిన దానగల్ల ఎల్లయ్య కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని కేశంపేట్ తాజా మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన దానగళ్ళ ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న మండల తాజా మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి రూ. 5 వేల రూపాయలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎల్లయ్య మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఎల్లయ్య మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన ఎల్లయ్య కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కల్లు సాయిలు, వట్టెల రవి, నిడదవెల్లి జంగయ్య, కుంటి కృష్ణ, కుంటి రాజు, దానగళ్ళ నరేష్, దానగళ్ళ గణేష్, నిడదవెల్లి హరీష్ , నేదునూర్ అర్జున్, గడ్డమీది లక్ష్మయ్య , నిర్ధవెల్లి దైవం , గడ్డమీది యాదయ్య, దాన గళ్ళ బాలరాజ్ , దానగళ్ళ భాస్కర్, దానగళ్ళ జంగయ్య, గడ్డమీది మల్లేష్ పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

- ప్రతి మహిళా అక్షరాస్యత కలిగి ఉండాలి
- రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మన్ ఆకునురి మురళి
- క్రెటిన్ టైలరింగ్ శిక్షణా కేంద్రం ప్రారంభం



ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) : మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక ప్రగతి సాధించాలని రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. మహిళకు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. శనివారం యాచారం మండల కేంద్రంలో నేరెళ్ల స్వరూప లక్ష్మి ప్రకాష్ లు ఏర్పాటు చేసిన మహిళా సాధికారత కుట్టు మిషన్లను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళల ఆర్థిక ప్రగతికి ఎన్నో రకాల రుణాలను అందిస్తోందని తెలిపారు. ప్రతి మహిళా అక్షరాస్యతను కలిగి ఉండాలన్నారు. మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలన్నారు. ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. కుట్టు మిషన్లను మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జానయ్య, యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మాపూర్ వాసికి డాక్టరేట్ పట్టా






కొల్లాపూర్ మే 24 (నగరనిజం ప్రతినిధి నాగేంద్రమ్ ) కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పాన్ గల్ మండలంలోని జమ్మాపూర్ గ్రామానికి చెందిన కీ.శే. ఎర్రం పుల్లమ్మ –శేషయ్య కోడలు సిహెచ్ మమత ఉస్మానియా యూనివర్శిటీలో పి హెచ్ డి పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్శిటీ బిజినెస్ మేనేజిమెంట్ విభాగంలో "కోవిడ్ మహమ్మారికి ముందు మరియు తరువాత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగుల నిలుపుదల వ్యూహాలపై తులనాత్మక అధ్యయనం" అనే పరిశోధన అంశంపై ప్రొఫెసర్ వి. శేఖర్ పర్యవేక్షణలో చింతలపాటి మమత పిహెచ్డి పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం చింతలపాటి మమతకు పి హెచ్డి పట్టా ప్రకటించారు. జమ్మాపూర్ గ్రామంలో మొదటి మహిళ మమత డాక్టరేట్ పొందడం సంతోషంగా ఉందని, వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుండి ఉన్నత చదువులు చదివి నేటి యువతకు ఆదర్శంగా తీసుకుని నిలుస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మమతకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# సీసీ కెమెరాలతో భద్రత ప్రమాణాలు బలోపేతం

- నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలదే కీలక పాత్ర
- కెమెరాలను ప్రారంభించిన కందుకూరు సిఐ కె సీతారాం



మహేశ్వరం మే 24 (నగరనిజం) :నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని కందుకూర్ సిఐ, కే సీతారాం పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నేదునూరు గేటు సమీపంలో కందుకూరు మండల్ మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ సీతారాం మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో రహదారిపై భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. ప్రజల సహకారంతో మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. రహదారిపై సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు, ర్యాష్ డ్రైవింగ్, రోడ్డు ప్రమాదాల కేసుల్లో కీలకంగా ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సైదులు కందుకూరు మండల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో జిహెచ్ఎంసి హార్టికల్చల్ అధికారి విజయ్ కుమార్ మృతి..



హైదరాబాద్ మే 24 (నగరనిజం న్యూస్ ) గోల్నాక ప్రాంతానికి చెందిన జిహెచ్ఎంసి డిపార్ట్ మెంట్ లోని హార్టికల్చర్ విభాగంలో అధికారిగా పనిచేస్తున్న కె.విజయ్ కుమార్(56)శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. విజయ్ కుమార్ కు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. విజయకుమార్ అకస్మతిక మరణంతో భార్య,కూతుర్ల హృదయ ఆవేదనను ఆపడం బంధువుల, స్నేహితుల ఎవరి తరం కాలేదు.ఆయన పార్థివ దేహాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున తరలివచ్చి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నేడు హర్రస్ పెంటలోని హిందూ స్మశాన వాటికలో విజయ్ కుమార్ అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# మండల విద్యాశాఖ పానగల్ అద్వర్యంలో ఆడియో ప్రారంభం



కొల్లాపూర్ మే 24 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్గల్ లో జరుగుతున్న మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం ముగింపు రోజు (5వ రోజు) సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలపై రూపొందించిన ఆడియో వాయిస్ రికార్డు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఇస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనము, రెండు జతల యూనిఫాం వాటితో పాటుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, చక్కటి భవన వసతి, అలాగే ఇటీవల వెలువడ్డ ఎస్ఎస్సి పరీక్షా ఫలితాల్లో మండల టాపర్ గా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రావడం, అలాగే గురుకుల సీట్లు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100 సీట్లు సాధించడం లాంటి అంశాలను ప్రస్తావిస్తూ, ఒక ఆడియో వాయిస్ మెసేజ్ రికార్డు గ్రామాలలో ప్రచార నిమిత్తం రూపొందించడం జరిగింది.ఈ ఆడియో లాంచింగ్ కార్యక్రమానికి శిక్షణలో ఉన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ ర్యాలీగా పాన్గల్ చౌరస్తాలోని గాంధీ బొమ్మ వరకు ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్ గోవర్ధన్ సాగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, అలాగే రవి, మాజీ జెడ్పిటిసి పానగల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.మండల విద్యాధికారి బి శ్రీనివాసులు ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను, విశిష్టతలను వివరిస్తూ మాట్లాడడం జరిగింది. ఇటీవల కాలంలో ప్రభుత్వం ప్రభుత్వ బడుల బలోపేతానికి రకరకాల రూపాల్లో మౌలిక వసతులను కల్పించడం చేస్తూ ఉన్నది. ఉపాధ్యాయులు కూడా శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ ఉన్నారు. ఉపాధ్యాయుల కృషికి తోడుగా సమాజ భాగస్వామ్యం కూడా ఉండాల్సిన అవసరం ఉన్నది. ప్రత్యేకించి ప్రజాప్రతినిధులు చేయూతను అందిస్తే ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తిరిగి తీసుకురావచ్చు అని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైనటువంటి ప్రజాప్రతిథులను ఉద్దేశించి, మీ సహకారం ఉంటే ఆ మేరకు ప్రభుత్వ బడుల్లో ప్రగతి సాధ్యమవుతుందని, మీ నుంచి ఇప్పటిదాకా అలాంటి సహకారం అందుతూ ఉన్నదని, ఇక ముందు కూడా అలాగే ఉంటుందని ఆశిస్తున్నామని, రేపు జూన్ 1వ తేదీ నుంచి జరగబోయేటువంటి బడి బాటలో ప్రతి గ్రామంలో ప్రజా ప్రతినిధుల సహకారం, తోడ్పాటు మా ఉపాధ్యాయులకు ఉండాలని, మీరు ఆశించే స్థాయిలో నాణ్యమైన విద్యను మేము అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల కృషిని గమనిస్తున్నామని, సంతృప్తికరంగా ఉందని, నిరంతరం మీకు తోడుగా ఉంటామని, రేపు జూన్ 1 నుంచి జరగబోయేటువంటి బడిబాట కార్యక్రమంలో మా పాత్రను మేము సక్రమంగా పోషిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే మాజీ జెడ్పిటిసి సభ్యులు రవి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రజా ప్రతినిధులకు సత్సంబంధాలు ఈ పానుగల్ మండలంలో మొదటినుండి ఉన్నాయని, దాన్ని కొనసాగిస్తామని, ప్రభుత్వం ద్వారా అందుతున్న అన్ని వసతులను సక్రమంగా పాఠశాలలో అందిస్తున్నందుకు హర్షాన్ని వ్యక్తం చేస్తూ, ఇకముందు కూడా మా యొక్క పాత్ర మీరు ఆశించే విధంగా ఉంటుందని, బడిబాట కార్యక్రమానికి మా పూర్తి మద్దతు ఉంటుందని, విద్యార్థిని విద్యార్థులను పెద్ద ఎత్తున చేర్పించే ప్రయత్నంలో మేము కూడా ముందుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఆడియో లాంచింగ్ అనంతరము ఆడియో మెసేజ్ మైక్ సిస్టం ద్వారా అందరికీ వినిపించడం జరిగింది.అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తిరిగి శిక్షణ కేంద్రం అయినటువంటి బాలుర ఉన్నత పాఠశాల పానుగలకు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం అయినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# కలలు మన సంస్కృతికి మూలాధారం

- వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిదీ
- సభికులను అలరించిన పాండవోద్యోగము పౌరాణిక పద్య నాటక ప్రదర్శన





హైదరాబాద్ మే 24 (నగరనిజం న్యూస్ )నగరం లోని అష్టలక్ష్మి దేవాలయం 29వ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రదర్శించిన పాండవోద్యోగము పద్య నాటకంలో శ్రీకృష్ణుడిగా మల్లాది వెంకటరమణ, దుర్యోధనుడిగా ఎం.సాల్వా చారి అర్జునుడిగా బి నారాయణస్వామి నటించి నాటకాన్ని అధ్యంతం రసాభరితంగా ప్రదర్శించారు. పులిగడ్డ మంగ పతి రావు సంగీతం సమకూర్చగా భావన పెళ్లి పరమేశ్వరరావు మేకప్ ను, వీటి ప్రసాద్ ఎం రామ్మోహన్రావు ఎంఎస్ఎస్ హరీష్ సహకారాన్ని అందించారు. అనంతరం జరిగిన ముఖ్య కార్యక్రమం ఆధ్యాత్మిత్య కలార్పన అకాడమీ (మక్తల్ఊ నిర్వహణలో జరిగింది. అష్టలక్ష్మి స్తోత్రం శ్రీమన్నారాయణ భాగ్యదలక్ష్మి భారం బారమ్మ తదితరులు కూచిపూడి నృత్యాలు ప్రదర్శించారు. తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు ప్రోత్సహాన్ని అందించిన ఈ ఈ కార్యక్రమంలో గారి శెట్టి చంద్రశేఖర్ గాలి లావణ్య స్వరూప రాణి పేరుని లావణ్య లక్ష్మీ సుబ్రహ్మణ్యం గ్రంధి రమేష్ తదితరులు అష్టలక్ష్మి దేవాలయం కమిటీ పక్షాన కళాకారులను ఘనంగా సత్కరించారు. కలలు మన సంస్కృతికి మూలాధారమని వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిదీ అని అతిథులు వక్కాణించారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం. శ్రీనివాస్ చారి



హైదరాబాద్ మే 24 (నగరనిజం న్యూస్ )జాతీయ బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం. శ్రీనివాస్ చారి నియమితులయ్యారు .ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అతనికి నియకమక పత్రాన్ని అందజేశారు. శ్రీనివాస చారి గతంలో విద్యార్థి దశలో ఏబివిపి నాయకునిగా విద్యార్థులకు సేవలు అందించారు.తదనంతరం బిజెపి యువమోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సేవలందించారు.ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా జిల్లాలో ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం ఆర్ కృష్ణయ్య పోరాట స్ఫూర్తితో జిల్లా లోని బీసి లన్దరీని కలుపుకొని పోరాటాలు చేస్తూ వాటి పరిష్కరించదానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమం లో అంజి, మనిఖంట బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ తోనే వివేక్ వెంకటస్వామి కుటుంబం వేల కోట్లకు అధిపతులు అయ్యారు

- వివేక్ పై నిప్పులు చెరిగిన తెలంగాణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల కాంతం



పెద్దపల్లి మే 24 (నగరనిజం న్యూస్ )కాంగ్రెస్ పార్టీ తోనే వివేక్ వెంకటస్వామి కుటుంబం వేల కోట్లకు అధిపతులు అయ్యారని అన్నారు ఒకే కుటుంబంలో ఇద్దరు ఎమ్మెల్యేలు ఒక ఎంపీని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని శ్రీధర్ బాబు ప్రతిష్టను భంగం కలిగించేందుకే గడ్డం వంశీ ప్రయత్నం టిఆర్ఎస్ పార్టీ మంథని మాజీ ఎమ్మెల్యేతో ఎంపీ గడ్డం వంశీ కుమ్మక్కయ్యడని ఆరోపించిన గజ్జల కాంతం బిజెపిలోకి వెళ్లిందుకే వివేక్ కుటుంబం ఇదంతా ప్రయత్నం హైదరాబాదులో బిజెపి నేత కిషన్ రెడ్డిని వివేక్ కలిశాడని ఆరోపించిన గజ్జలకాంతం

# సేవాదళ్ ఆధ్వర్యంలో సీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్ మే 24 (నగరనిజం న్యూస్ )తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో టీ పి సీ సీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు గాంధీ భవన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుశ్ర మిద్దెల జితేందర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ జిల్లాల నుండి సేవాదళ్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# బడి... గుడి అభివృద్ధికి పాటుపడుదాం -సరస్వతి విద్యాపీఠం ప్రాంత సేవ ప్రముఖ విద్వాన్ రెడ్డి

- శంషాబాద్ సరస్వతి శిశు మందిర్ స్కూల్ రోడ్డు వివాదం పై స్థానిక నేతలతో సమావేశమైన విద్వాన్ రెడ్డి
- వివాదం పరిష్కారం కోసం కృషి చేసిన చక్రధర్ రెడ్డిని అభినందించిన విద్వాన్ రెడ్డి







రాజేంద్రనగర్, మే 24(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ రోడ్డు వివాదం నేపథ్యంలో బడి, గుడి అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేద్దామని శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రాంత సేవ ప్రముఖ, స్కూల్ కరస్పాండెంట్ విద్వాన్ రెడ్డి పిలుపునిచ్చారు. చిన్నపాటి భేదాభిప్రాయాల కారణంగా స్కూల్ రోడ్డు విషయంలో వివాదం చోటుచేసుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు రోడ్డు సమస్యపై తలెత్తిన వివాదాన్ని పరిష్కరించడానికి కృషి చేసిన కూచిరెడ్డి చక్రధర్ రెడ్డి అలియాస్ రాజు ను విద్వాన్ రెడ్డి అభినందించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ స్కూల్ కు వెళ్లే దారిని కబ్జా చేశారంటూ ఇటీవల స్కూల్ సిబ్బందితో పాటు స్థానిక నేతలు శంషాబాద్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం మీడియాలో రావడంతో ఇరు వర్గాల మధ్యన రాజీ ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇందుకోసం స్థానిక నాయకుడు చక్రధర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని అటు ఆర్యవైశ్య సంఘం నేతలు, ఇటు శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ సిబ్బంది మధ్యన రాజీ ప్రయత్నాల కోసం కృషి చేశారు. ఈ మేరకు ఇప్పటికే పలుదపాలుగా చర్చలు జరిపారు. తాజాగా శుక్రవారం నాడు చక్రధర్ రెడ్డి మరోసారి చేసిన రాజీ ప్రయత్నాలు ఓ కొలిక్కి వచ్చాయి. ఈ మేరకు శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత సేవ ప్రముఖ స్కూల్ కరెస్పాండెంట్ విద్వాన్ రెడ్డి, శంషాబాద్ సరస్వతి శిశు మందిర్ స్కూల్ కమిటీ సభ్యులు చింతల హనుమంతరావు, ప్రభు, శ్యామ్, జ్ఞానేశ్వర్, కొత్త శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, కళ్లెం సందీప్ గౌడ్, కిరణ్ యాదవ్, శీలం ఆంజనేయులు, విజయరావ్, రాజు రెడ్డి తదితరులతో కలిసి సమస్య పరిష్కారం కోసం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడిన శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత సేవ ప్రముఖ విద్వాన్ రెడ్డి....చిన్నపాటి భేదాభిప్రాయాల కారణంగానే అటు స్కూల్ ఇటు ఆలయం మధ్యలో ఉన్న రోడ్డు విషయంలో వివాదం చోటు చేసుకుందని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో స్కూల్ రోడ్డు సమస్య విషయంపై ఆర్యవైశ్య సంఘం పై స్కూల్ సిబ్బందితో పాటు ఇతర నాయకులు చేసిన విమర్శలపై అవసరమైతే క్షమాపణలు చెప్పడానికి సిద్ధమని ప్రకటించారు. మరోవైపు సరస్వతి శిశు మందిర్, ఆర్యవైశ్య సంఘం మధ్యన ఏర్పడ్డ వివాదాన్ని పరిష్కరించడానికి కృషి చేసిన కమిటీ సభ్యుడు చక్రధర్ రెడ్డిని విద్వాన్ రెడ్డి అభినందించారు. సమస్య పరిష్కారమైన నేపథ్యంలో అటు బడి, ఇటు గుడి అభివృద్ధి కోసం అందరం సమిష్టిగా కృషి చేద్దామని విద్వాన్ రెడ్డి సలహా ఇచ్చారు.

**• విద్యార్థుల భవిష్యత్తు కోసమే రాజీమార్గం -చక్రధర్ రెడ్డి**

మరోవైపు శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొనే తాను సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేసినట్లు చక్రధర్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే వివాదానికి పులిస్టాప్ పెట్టడానికి ఇరు వర్గాలతో సంప్రదింపులు, చర్చలు జరపడం జరిగిందని, చర్చలు సామరస్య పూర్వకంగా జరగడం సంతోషంగా ఉందన్నారు. సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన విద్వాన్ రెడ్డి తో పాటు స్కూల్ కమిటీ సభ్యులందరికీ చక్రధర్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

# పేద వధువు వివాహానికి వెస్సో సహాయం

విజయవాడ(విద్యాధరపురం) మే 24 (నగరనిజం న్యూ స్)విజయవాడకు చెందిన కడియం ఉషారాణి(42) గత మూడు సంవత్సరాలుగా తన కుటుంబాన్ని ఒంటరిగా పోషిస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం ఆమె భర్త గుండెపోటు తో శివైక్యం చెందిన తరువాత, ఆమె కుటుంబాన్ని ఆదుకునే వారు ఎవరూ లేరు.ఇద్దరు కుమార్తెలలో పెద్ద కుమార్తె వివాహం భర్త జీవించి ఉండగానే జరిగింది. చిన్న కుమార్తెవిజయ చరిత శ్రీ వివాహం ఈ నెల 23వ తేదీన జరగనుంది. ఉషారాణి ఒక చిన్న షాపులో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తక్కువ ఆదాయం, ఇంటి అద్దె, నిత్యావసరాలు మరియు భర్త చికిత్స కోసం తీసుకున్న అప్పులతో ఆమె ఆర్థికంగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వెస్సో ట్రస్ట్ సహాయ కార్యక్రమాల గురించి తెలుసుకున్న ఉషారాణి తమ రెండవ కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం చేయమని వెస్సో ని ఆశ్రయించగా, వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో ఆమెకు రూ.26,000/-లు అందజేశారు.ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ తోడు లేక, ఒంటరిగా పోరాడుతున్న ఉషారాణి కి సమయానికి సహాయం చేసి, వధువును ఆశీర్వదించిన గౌరవ దాతలకు వెస్సో ట్రస్ట్ తరపున ధన్యవాదములు తెలిపారు.

# గొల్లపల్లి వద్ద ఎంఎస్ జై భవాని హెచ్ పి పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- గొల్లపల్లి రోడ్డులో తీరనున్న పెట్రోల్ కష్టాలు







రాజేంద్రనగర్, మే 24(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ - గొల్లపల్లి రోడ్డులో వాహనదారులకు పెట్రోల్ కష్టాలు తీరనున్నాయి. గొల్లపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఎంఎస్ జై భవాని హెచ్.పి పెట్రోల్ బంకును రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లాంచనంగా ప్రారంభించారు. జిట్టే సిద్ధులు (గొల్లపల్లి మాజీ సర్పంచ్), భవిష్య సింగ్ ఆధ్వర్యంలో ఈ హెచ్.పి పెట్రోల్ బంకును ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెస్ జై భవాని పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్...శంషాబాద్ - గొల్లపల్లి రోడ్డులో పెట్రోల్ బంకు ఏర్పాటుతో వాహనదారుల పెట్రోల్ కష్టాలు తీరిపోతాయని చెప్పారు. మరోవైపు నూతన పెట్రోల్ బంకు ద్వారా స్థానికులైన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు బంకు యజమానులు భవిష్య సింగ్ తో పాటు జిట్టే సిద్దులు ను ప్రకాష్ గౌడ్ అభినందించారు. వారు వ్యాపార రంగంలో మరింతగా రాణించాలని ఆయన ఆశీర్వదించారు.ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన బంకు యజమానులుఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను పెట్రోల్ బంకు యజమానులు జిట్టే సిద్దులు, భవిష్య సింగ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కొడిగంటి చంద్రారెడ్డి, మంచాల గణేష్, గణేష్ గౌడ్ (అడ్వకేట్), చంద్రా చారి, స్థానిక నేతలు నరేందర్ రెడ్డి, జగన్నాథం, సాగర్ చారీ, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల వాసికి ఎంబిఏలో డాక్టరేట్





గద్వాల జిల్లా మే24 (నగరనిజం) కేంద్రానికి చెందిన కె. కౌసల్య - విజయమోహన్ రెడ్డి ల రెండవ సంతానం అయిన శివ కేశవరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ లో ఎంబిఏ విభాగంలో పి హెచ్ డి పూర్తి చేశారు."భారతదేశంలో వ్యవసాయ క్రెడిట్: తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక చేసిన ప్రభుత్వ మరియు ప్రైవేట్ బ్యాంకుల అధ్యయనం" అనే అంశంపై ప్రొఫెసర్ వి. శేఖర్ పర్యక్షణలో పరిశోధన చేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం నేడు శివకేషవ రెడ్డికి పిహెచ్ డి పట్టా ప్రధానం చేయినట్టు ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా కేషవరెడ్డి కుటుంబ సభ్యులు జిల్లా వాసులు శుభాకాంక్షలు తెలుపుతూ... వ్యవసాయ రంగంపై పరిశోదనలు చేయడం రైతులకు ఎంతో మేలు కలుగుతుందని వ్యవసాయ కుటుంబం లో పెరిగిన శివకేషవ రెడ్డి రైతులకు మేలు చేసే అంశాలపైన పరిశోధన చేయడం సంతోషం అని తెలిపారు.

# ఘనంగా సలీం వివాహ వేడుకలు.. హాజరైన కర్రి వేణుమాధవ్



జోగులాంబ మే 24 (నగరనిజం న్యూస్ ) జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాసిన్ సోదరుడు సలీం వివాహ సందర్భంగా ఫంక్షన్ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రం జోగులాంబ అలంపూర్ బిఆర్ఎస్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణుమాధవ్ కర్నూలు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు షేక్ షాషా కౌశాధికారి హబీబ్ జిల్లా నాయకులు ఫేక్ తూర్ ప్రముఖ నాయకులు కార్యక్రమంలో పాల్గొని నూతన వరుడు సలీంకి అభినందనలు తెలిపారు.

# ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు -డిఇఓ రమేష్ కుమార్-



నాగర్ కర్నూల్ జిల్లామే 24 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)ప్రతి ఉపాధ్యాయుడు వృత్తి నైపుణ్యం పెంపొందించుకునేందుకు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లా స్థాయిలో 1934 మంది ఉపాధ్యాయులు, మండల స్థాయిలో 1368 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు, నేటితో ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు పూర్తి అయినట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ వెల్లడించారు. శనివారం తిమ్మాజీపేట, బిజినపల్లి, నగర్ కర్నూల్, మండలాలలో కొనసాగుతున్న చివరి రోజు శిక్షణ తరగతులను డీఈఓ రమేష్ కుమార్ సందర్శించారు. ఉపాధ్యాయులకు రిస్పర్స్ పర్సన్లు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

**• ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....**

ఉపాధ్యాయులు నవీన బోధనా పద్ధతులు, నైపుణ్యాలను జోడిస్తూ మరింత సమర్ధవంతమైన తరగతి బోధన పద్ధతులను కొనసాగించాలని డిఇఓ సూచించారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి వృత్యాంతర ఉపాధ్యాయ శిక్షణ తరగతులు దోహదపడతాయని డిఇఓ పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీ నుంచి వివిధ స్థాయిలలో దశలవారీగా సబ్జెక్టుల వారీగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 25 శిక్షణ కేంద్రాల్లో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ శెట్టి తదితరులు ఉన్నారు.



# పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన ప్రశాంత్ రెడ్డి

- మహేష్ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రశాంత్ రెడ్డి



రాజేంద్రనగర్, మే 24(నగరనిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు (పీసీసీ చీఫ్) మహేష్ కుమార్ గౌడ్ కు శంషాబాద్ మున్సిపాలిటీ యూత్ నాయకుడు కొడిగంటి ప్రశాంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నాడు మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ప్రశాంత్ రెడ్డి.... పీసీసీ చీఫ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడి ఆశీస్సులతో మహేష్ కుమార్ గౌడ్ నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ప్రశాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నేదునూరు గేట్ వద్ద సిసి కెమరాలను ప్రారంభించిన సిఐ సీతారాం

- స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయించిన మాజీ తాజా వైస్ ఎంపిపి గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి



కందుకూరు,మే 24 (నగర నిజం) : హైదరాబాద్ శ్రీశైలం రహదారిలో ఉన్న నేదునూరు గేట్ వద్ద మాజీ వైస్ ఎంపిపి గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి తన సొంత డబ్బులు 45 వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేపించారు.సిసి కెమరాల ప్రారంభోత్సవంకు కందుకూరు పోలీస్ స్టేషన్ సిఐ సీతారాం,ఎస్ఐ సైదులు చేతుల మీదుగా కెమెరాల ప్రారంభించారు.ఈ సందర్బంగా సి సిఐ సీతారాం మాట్లాడుతూ,మండలంలోని ఆయా పార్టీల నాయకులు,వ్యాపారవేత్తలు ముందుకు వచ్చి ఇలాంటి చౌరస్తాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అన్ని వీధుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయించారని ఆయన కోరారు.సిసి కెమెరాలు ఏర్పాటుతో ఎన్నో నేరాలను అరికట్టపర్చని ఆయన ప్రజలకు సూచించారు.సీసీ కెమెరాలను అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు నేదునూరు చౌరస్తాలో తన సొంత డబ్బులతో సీసీ కెమెరాలు ఇప్పించి ఏర్పాటు చేయించడంపై కందుకూరు మండల మాజీ వైస్ ఎంపిపి గంగుల సమంత ప్రభాకర్ రెడ్డిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కో-ఆర్డినేటర్ యండి. అఫ్జల్ బేగ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకగాళ్ల పుష్ప దర్శన్,సొసైటీ డైరెక్టర్ సాదా పాండు రంగా రెడ్డి,గ్రామ అధ్యక్షుడు బొర్రా సురేష్,ఇందిరమ్మ డైరెక్టర్ వరికుప్పల మంజుల బాబు,గంగుల సంజీవ రెడ్డి,మాజీ వార్డ్ సభ్యులు ఎగిరిశెట్టి నర్సింహా,మైనారిటీ నాయకులు అజారోద్దీన్,ఫైజోద్దీన్,సీనియర్ నాయకులు వరికుప్పల రవి,బొజ్జ రాఘవేందర్ రెడ్డి,కుమార్ గౌడ్,భిక్షపతి జమేధర్ మల్లేష్,ఎస్ఓటి కానిస్టేబుల్ శేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్





ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) : గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ గ్రామపాలన అధికారి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ... మే 25 ఆదివారం నాడు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని సూచించారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగునీరు, ఎలాంటి ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలి అని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని, అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ వస్తువులు మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో అవసరమైన బస్సులను నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ సంటర్లు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పంట భూములలో అక్రమంగా సీసీ రోడ్డు నిర్మాణం

- సీసీ రోడ్లకు వేయడానికి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు-ఏఈ శ్రీరామ్
- దౌర్జన్యంగా రోడ్డు వేసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర వేర్ హౌస్ ప్రైవేట్ లిమిటెడ్
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ రహమాన్ కు వినతి పత్రం అందజేసిన బాధిత రైతులు



మే 24,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర వేరే హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ గోదాంకు సంబంధించిన వాళ్ళు అక్రమంగా సర్వేనెంబర్ 762/అ/2 మరియు 762అ/1 కు చెందిన పంట భూములలో సిసి రోడ్లు వేశారు.ఈ సందర్భంగా బాధిత రైతులు దౌర్జన్యంగా సిసి రోడ్లు వేసిన వారిపై చర్యలు తీసుకొని,పంట పొలాలు కాపాడాలని తహసీల్దార్ రెహమాన్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం బాధిత రైతులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి మా భూముల నుండి రైల్వే గేట్ మూసి వేయడం జరిగింది.దీంతో ఎలాంటి గవర్నమెంట్ బస్సులు నడపడం లేదు.అయితే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన కొంతమంది రైతులను బెదిరించి పంట పొలాల్లో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు.కావున అధికారులు వెంటనే స్పందించి సిసి రోడ్డును తొలగించి,అట్టి భూమిని సాగు చేయడానికి అనుమతి ఇవ్వాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు.అక్రమ రోడ్డు నిర్మాణం గురించి ఆర్ అండ్ బి ఏఐ శ్రీరామ్ ను రోడ్డు నిర్మాణానికి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని,రోడ్డు వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బాధిత రైతులు నీలి రాధ భర్త చంద్రశేఖర్,నీలి ఉమా భర్త రవి,మాజీ ఎంపీటీసీ వెంకటన్న,శేర్ మన్యపు రెడ్డి, రాచాల నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకద్ర పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పి జానకి

- దేవరకద్ర మండల కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ ఏర్పాటు పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు
- కౌకుంట్ల మండలం కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం-ఎస్పి జానకి



మే 24,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను మరియు రైల్వే స్టేషన్ ను శనివారం రోజు సందర్శించిన జిల్లా ఎస్పీ జానకి.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో దొంగతనాలు తరచుగా జరుగుతున్నాయి.కావున దొంగతనాలు జరగకుండా ప్రజలకు అప్రమత్తం చేయడంతో పాటు దొంగతనాలు నివారించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు రైతులకు అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.కౌకుంట్ల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామన్నారు.అదేవిధంగా దేవరకద్ర మండల కేంద్రంలో సర్కిల్ ఆఫీస్ ఏర్పాటు పై ఎలాంటి ప్రతిపాదన చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగన్న మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన కోన రాజశేఖర్



- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందజేత

మే 24,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ గ్రామనికి చెందిన హరిజన్ లచ్చల హనుమయ్య అనారోగ్య కారణంగా మృతి చెందారు.ఈ సమాచారం తెలుసుకున్న జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ నాయకుడు కోన రాజశేఖర్ మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో హరిజన్ తిమ్మన్న,శంకరయ్య,హరిజన్ జెట్టి గారు,తునకల బాలయ్య,వెంకటయ్య,రాములు,పెంటప్ప,హరిజన్ సాయిలు,మరియు బంధువులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండల కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ.





మెదక్ బ్యూరో/ నగర నిజం:: తూప్రాన్, మే 24.తూప్రాన్ మండల కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎం ఎల్ సి. యాదవ రెడ్డి అధికారికంగా హాజరై వారి చేతుల మీదుగా 163 చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు, వీరితో పాటు కాంగ్రెస్ మాజీ ఎంఎల్ఏ. నరసారెడ్డి పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తోందని వారన్నారు, ఇందులో కాంగ్రెస్ నాయకులు, ఎలక్షన్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ నేతలు పల్లెర్ల రవీంద్ర గుప్తా, భగవాన్ రెడ్డి, మామిళ్ళ కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు గౌడ్, జింక కృష్ణ, విశ్వరాజ్, సందాని, హైమద్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండల పర్యటనలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్



ఖమ్మం: మే 24, ( నగర నిజం బ్యూరో):గత పది సంవత్సరాలు పాలించిన నాయకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పులు చేశారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేశాం,రాబోయే రోజుల్లో మిగిలిన పథకాలు అమలు చేస్తాం.రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు సన్న వడ్లకు 500 బోనస్, రేషన్ కార్డుకు సన్నబియ్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.పేదవారి ప్రభుత్వంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తాం

# ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ ఎంపీ రఘురాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు



ఖమ్మం: మే 24, ( నగర నిజం ప్రతినిధి):ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన రైతులకు జీలుగులు ను అందజేశారు.ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకున్నారు. మా మండలానికి అదనంగా ఇళ్ల మంజూరులో రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారం విలువైనది. ఆయనకు మండల ప్రజల తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాం, అని తెలిపారు.అలాగే, ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాలుగా మద్దతు లభిస్తోంది. రైతులందరికీ త్వరలోనే బోనస్ అందుతుంది. ప్రభుత్వం వారిని అన్ని విధాలా రక్షిస్తూ ముందుకు తీసుకెళ్తోంది, అని ఆయన పేర్కొన్నారు.లబ్ధిదారులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వ పథకం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నగరనిజం

25 ఆదివారం,మే,2025

# ఖమ్మం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**• పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

ఖమ్మం: మే 24, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం జిల్లా,రఘునాథపాలెం మండలం లో కోయచిలక–కమలాపురం రహదారిపై మైనర్ బ్రిడ్జి పునః నిర్మాణ పనులకు,మరియు కోటపాడు గ్రామంలో సి.సి.రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కావ్య శారీస్ జువెలరీస్ షోరూం ఘనంగా ప్రారంభం







కొత్తపేట / నగర నిజం: కొత్తపేట, గ్రీన్స్ కాలనీలో మెయిన్ రోడ్డుపై కావ్య శారీస్ జువెలరీస్ షోరూం శనివారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి, వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రారంభోత్సవ సందర్భంగా ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా, ప్రముఖులు, వినియోగదారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... స్థానికులకు నాణ్యమైన చీరలు ,బంగారం, డైమండ్స్ సరసమైన ధరలకే అందించడం ప్రశంసనీయమైన అంశమని కొనియాడారు. యువతీ యువకులకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తుండటంతో ఇలాంటి వ్యాపార కేంద్రాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.నిర్వాహకులు వీరారెడ్డి వనజ మాట్లాడుతూ... ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. చీరలపై 15 శాతం తగ్గింపు, ప్రతి 8999 రూపాయల కొనుగోలు పై బంగారు నాణెము బహుమతిగా ఇవ్వడం, డైమండ్ ప్రతి క్యారెట్ కి 46,900 రూపాయలు మాత్రమే ధర, బంగారంపై వేస్టేజ్ 10 శాతం మాత్రమే వసూలు చేయడం వంటి ప్రత్యేకతలతో వినియోగదారులకు సేవలు అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వినియోగదారులు, కావ్య శివప్రసాద్ రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. చివరగా ఏర్పాటు చేసిన అలంకరణ ఆకట్టుకోవడం, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కలెక్షన్లు మహిళలకు ఎంతో ఆకర్షణగా నిలిచాయి.

# మెకానిక్ శ్రీనన్న పోరాటం తో జమ్ములమ్మ గుడి దారి సమస్య పూర్తి. సహకరించిన అందరికి ధన్యవాదములు

**• సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య**







వనపర్తి జిల్లా: నగర నిజం మే 24 వనపర్తి పట్టణం లోని శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ గుడి దారి సమస్య నేటితో ముగింపు శుక్రవారం నాడు వనపర్తి పట్టణం 23 వ వార్డు సంతబజార్ లో ఉన్న జమ్ములమ్మ గుడికి మున్సిపల్ కార్యాలయం పక్క నుంచి జములమ్మ గుడి వరకు వేస్తున్న సీసీ రోడ్డును పరిశీలిస్తున్న సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య. ఆయన మాట్లాడుతూ గతంలో జమ్ములమ్మ గుడి ముందర పశువుల సంతా సాగేది అని ఆ తర్వాత ఆదే స్థలంలో జమ్ములమ్మ గుడి కి దారి వదిలి మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మించారని పూర్వం నుండి జమ్ములమ్మ గుడికి మున్సిపల్ ఆఫీస్ పక్కనుంచి దారి ఉండేదని తెలంగాణ ఏర్పడిన తర్వాత జిల్లా పోలీస్ కార్యాలయం వనపర్తికి రావడంతో మున్సిపల్ కార్యాలయాన్ని వెంకటేశ్వర గుడి ముందర ఉన్న ఇండోర్ స్టేడియంలోకి మార్చి మున్సిపల్ కార్యాలయంలో జిల్లా పోలీస్ కార్యాలయము ఏర్పాటు చేసుకున్నారు. అప్పుడు పోలీస్ కార్యాలయానికి సెక్యూరిటీ ప్రాబ్లం అవుతుందని దారిని పోలీసు అధికారులు గోడ కట్టి మూసివేయడం జరిగినది. ఆ తర్వాత అలాగే కొన్ని సంవత్సరాలు కొనసాగడం జరిగింది. కొత్తగా నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయంలోకి ఇక్కడ ఉన్న పోలీస్ కార్యాలయం తరలించడం జరిగింది. అప్పుడు ఇండోర్ స్టేడియంలో ఉన్న మున్సిపల్ కార్యాలయాన్ని పాత మున్సిపల్ కార్యాలయానికి తీసుకురావడం జరిగింది. అప్పుడు పోలీస్ అధికారులు మూసిన రోడ్డును తెరిచి జమ్ములమ్మ గుడి కి దారి వదలాలని అప్పటి అధికారులను కోరగా వారు స్పందించకుండా జమ్ములమ్మ గుడికి దారి లేకుండా కంపౌండ్ నిర్మించుకోవడం జరిగింది. కొన్ని రోజుల తర్వాత రోజురోజుకు జమ్ములమ్మ గుడి అభివృద్ధి చెందుతూ,భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. అది చూసిన మెకానిక్ శ్రీను గుడికి తూర్పు మెయిన్ రోడ్డు నుంచి దారి ఉండాలి అని అధికారులను కోరగా వారు స్పందించకపోవడంతో మెకానిక్ శ్రీను ఆమరణ దీక్ష కి కూర్చోవడం జరిగింది. ఇట్టి దీక్షకు 22,23 వార్డు ప్రజలు మరియు పట్టణ జమ్ములమ్మ భక్తులు వివిధ రాజకీయ కుల సంఘాల నాయకులు మద్దతు తెలిపి దీక్షలో కూర్చోవడం జరిగింది. దీక్ష విరమించాలని బెదిరింపులు, పోలీసులు కేసులు చేస్తామని అధికారులు బెదిరించిన వినకుండా రోడ్డుకు దారి ఇస్తామని జిల్లా కలెక్టర్ లేదా స్థానిక ఎమ్మెల్యే హామీ ఇచ్చేవరకు దీక్ష కొనసాగిస్తూనే ఉంటానని తెలియజేసిన మెకానిక్ శ్రీను మరియు దీక్షలో కూర్చున్న వారు తేల్చి చెప్పారు. అప్పుడు మున్సిపల్ చైర్మన్ అయినటువంటి పుట్టపాకుల మహేష్ వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘరెడ్డి తో దీక్ష శిబిరం లో ఉన్న అందరి ముందు ఫోన్లో మాట్లాడించి నెల రోజులలో 8 ఫీట్ల రోడ్డు ఇస్తామని వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి హామీ ఇవ్వడంతో అప్పటి చైర్మన్ మహేష్ చేతితో ఇచ్చిన నిమ్మరసాన్ని తాగి దీక్ష విరవింపజేసిన మెకానిక్ శ్రీను. మళ్లీ కొంతమంది రాజకీయ నాయకుల జోక్యంతో నెల రోజులు రెండు నెలలు మూడు నెలలు అవుతున్న రోడ్డు పనులు మొదలు కాకపోవడంతో మున్సిపల్ అధికారులను కలవగా ఎలాంటి స్పందన రాకపోవడంతో మెకానిక్ శ్రీను మున్సిపల్ కాంపౌండ్ గోడ కూల్చి పనులు ప్రారంభించాలని నిర్ణయించి జమ్మలమ్మ గుడి దగ్గరికి వెళ్లడం జరిగింది. అక్కడి నుంచి దీక్షలో పాల్గొన్న అందర్నీ పిలువగా పోలీసు కేసులు అయితాయి ఏమో అని భయంతో చాలామంది ముందుకు రాలేదు. ముందుకు వచ్చిన వారితో కలిసి మెకానిక్ శ్రీను మున్సిపల్ కార్యాలయం దగ్గరికి వెళ్లడం జరిగింది అక్కడ మెకానిక్ శ్రీను వెంబడి కాంపౌండ్ గోడ కూల్చడానికి నాతో పాటు బిజెపి నాయకుడు బచ్చురాము, 23వ వార్డు నాయకులు వంగూరు అంజి,ఉందెకోటి అంజి,ఉందెకోటి వెంకటేష్,ఉందెకోటి నాగన్న ముందుకు వచ్చి మెకానిక్ శ్రీను తో పాటు కాంపౌండ్ గోడ కూల్చడానికి ముందుకు వచ్చి కాంపౌండ్ గోడ కూల్చడం జరిగింది అని అన్నారు.అదే రోజు కూల్చిన కాంపౌండ్ ఇటుకలను స్వయంగా వారే తొలగించి, మట్టి పోయించి మట్టిని చదును చేసి మట్టి రోడ్డును ఆ రోజే తయారు చేయడం జరిగింది.అక్కడ రోడ్డు కి అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాలను మెకానిక్ శ్రీను కరెంటు ఏఈ గారితో మాట్లాడి దగ్గరుండి రోడ్డు మధ్యలోనుంచి కరెంటు స్తంభాలను తొలగించడం జరిగింది. ఆ తర్వాత గౌరవ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ని, అప్పటి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ ని మట్టి రోడ్డుపై సిసి రోడ్డు వేయాలని మెకానిక్ శ్రీను కోరగా స్పందించి తక్షణమే మంజూరు చేసి ఈరోజు సిసి రోడ్డు వేస్తున్నందుకు రోడ్డు రావడానికి ప్రధాన కారణమైన మెకానిక్ శ్రీను కి,సిసి రోడ్డు మంజూరు చేసిన గౌరవ వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి, అప్పటి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ కి, అప్పటి వైస్ చైర్మన్ పాకనటి కృష్ణ కి, అప్పటి కౌన్సిల్ సభ్యులకు,అధికారులకు మరియు రోడ్డు గురించి మెకానిక్ శ్రీను వెంబడి ఉన్న బచ్చు రాము అన్న, వంగూరు అంజి,ఉందేకొటి అంజి, రవి రెడ్డి, జానంపేట నాగరాజు, సింగొటం నాయుడు,బాలరాజు నాయుడు,వజిత్ అలీ ఖాన్, కడుకుంట్ల వెంకటేష్, మన్నోజి, ఎంట్ల శ్రీను, వి నాగన్న,వి వెంకటేష్, రాజు ముదిరాజ్, నాగేంద్రం, బాలకృష్ణ వంగూరు మన్యం,వడ్డే మహేష్,మీసాల అంజి,ఏంట్ల బాలస్వామి,వెంకటరమణ,రవి సాగర్,నాగశేషమ్మ,22,23 వ వార్డు మహిళలకు,తదితరులు పాల్గొన్నరు కావున వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# జనతా గ్యారేజ్ సభ్యుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ జన్మదిన వేడుకలు



మే 24,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ జన్మదిన సందర్భంగా మైత్రి యాదయ్య ముదిరాజ్ మరియు మహబూబ్ నగర్ జనతా గ్యారేజ్ సభ్యుల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాంబే గార్మెంట్ అధినేత నారాయణ యాదవ్,రాచల మురళి,నరేందర్,పటేల్ రాకేష్, తెలుగు గూడెం ఆంజనేయులు, కోడూరు చందు (జర్నలిస్ట్), అప్పనపల్లి ఆంజనేయులు, అశోక్,రామ్ నాయక్ తండ రామచందర్ నాయక్,హన్వాడ మండల నాయకులు బాల గోపి, రాములు,కృష్ణ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**• ఏర్వ అరుణ మెకానిక్ శ్రీను**



వనపర్తి జిల్లా: నగర నిజం మే 25 వనపర్తి జిల్లా పానగల్ మండలం కిష్టాపూర్ తాండ వాస్తవ్యులు రాత్లావత్ లక్ష్మి నాగేంద్రం ఆహ్వానం మేరకు వారి కుమారుడు అయిన రాత్లావత్ చెన్నయ్య శనివారం రోజున వివాహానికి వారి గ్రామం అయినా కిష్టాపూర్ తాండ లో హాజరై నూతన వధూవరులు అయినటువంటి రాత్లావత్ చెన్నయ్య, నందిని లను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని వనపర్తి పట్టణ 22వ వార్డు నాయకులు ఏర్వ అరుణ మెకానిక్ శ్రీను ఆశీర్వదించరు. ఇట్టి వివాహానికి మెకానిక్ శ్రీను కుటుంబ సభ్యులతో పాల్గొన్నందుకు నూతన వధూవరులు చాలా ఆనంద వ్యక్తం చేశారు

# గద్వాల వాసికి ఎంబిఏలో డాక్టరేట్



గద్వాల జిల్లా: నగర నిజం మే 25 గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన కె. కౌసల్య – విజయమోహన్ రెడ్డి ల రెండవ సంతానం అయిన శివ కేశవరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ లో ఎంబిఏ విభాగంలో పి హెచ్ డి పూర్తి చేశారు.భారతదేశంలో వ్యవసాయ క్రెడిట్: తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక చేసిన ప్రభుత్వ మరియు ప్రైవేట్ బ్యాంకుల అధ్యయనం" అనే అంశంపై ప్రొఫెసర్ వి. శేఖర్ పర్యక్షణలో పరిశోధన చేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం నేడు శివకేషవ రెడ్డికి పిహెచ్ డి పట్టా ప్రధానం చేయినట్టు ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా కేషవరెడ్డి కుటుంబ సభ్యులు జిల్లా వాసులు శుభాకాంక్షలు తెలుపుతూ... వ్యవసాయ రంగంపై పరిశోదనలు చేయడం రైతులకు ఎంతో మేలు కలుగుతుందని వ్యవసాయ కుటుంబం లో పెరిగిన శివకేషవ రెడ్డి రైతులకు మేలు చేసే అంశాలపైన పరిశోధన చేయడం సంతోషం అని తెలిపారు.

# నైతిక విలువలు, నిజాయితీ ఉంటే ముఖ్యమంత్రి వదవికి రేవంత్ రెడ్డి రాజీనామా కేటీఆర్ డిమాండ్ మానుకోవాలి టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్



మొయినాబాద్,మే 24 (నగర నిజం): నైతికత విలువలు, నిజాయితీ ఉంటే ముఖ్యమంత్రి వదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనడం ఎంత వరకు సమంజనం అని టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్ పేర్కొన్నారు. శనివారం మున్సివల్ వరిధిలోని హిమాయత్నగర్లో ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజేపీ పార్టీలు నైతిక విలువలు కొల్పొయి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని విమర్శించడం సరైంది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం భారత ప్రధాని నరేంద్రమోదీని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి హెూదాలో ఉండి ఎనిమిది సార్లు కలిసిన అభివృద్ధి కోసమే అని దీనిని బీఆర్ఎస్ పార్టీ తప్పుపట్టడం సిగ్గు చేటు అన్నారు. వది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి హైదరాబాద్కు దేశ ప్రధాని వస్తున్న కలవని ముఖ్యమంత్రి మీ పార్టీ అధికారంలో ఉందాలేదా అని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేక ముఖ్యమంత్రిని విమర్శించడం సరికాదన్నారు. అభివృద్ధికి సహకరించాల్సిన మాజీ ముఖ్యమంత్రి అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్లో వడుకోవడం ఇది సరైన ప్రతిపక్షమా అని దుయ్యబట్టారు. 2024 ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రాంతంలో విచ్చలవిడిగా మోదీ ప్రధానమంత్రి ప్రచారం చేసిన రాహుల్ గాంధీ ప్రచారం చేసిన ప్రజలు స్వాగతించారన్నారు. కానీ నేడు అసెంబ్లీకి రాని ముఖ్యమంత్రి ఎవరైయ్యా అంటే మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ అని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అభివృద్ధిని చేయాల్సిన మనందరం అని మరచిపోయిన బి ఆర్ఎస్ పార్టీ ఇప్పటికైనా ఏ ప్రభుత్వం ఉన్నా తెలంగాణ అభివృద్ధి, ప్రజల ఆత్మగౌరవం కోసం కృషి చేయాల్సిన బాధ్యత రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విమర్శలు మానుకోని ప్రజల్లోకి వచ్చి అసెంబ్లీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన డిమాండ్ చేశారు.

# మేడ్చల్ మండల పరిధిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు



మేడ్చల్ మే 24 (నగరనిజం) మేడ్చల్ మండలం వ్యవసాయ కార్యాలయ పరిధిలోని కండ్లకోయ, బండమాదారం, ఎల్లంపేట్, ఘన్పూర్ గ్రామాల్లో రైతు ముంగిట్లో శాస్త్రవేతాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.ఆచార్య జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయంలోని శాస్త్రవేత్తలు రైతుల వద్దకు వచ్చి











పలు సూచనలు చేయడం జరిగింది. రైతులతో యాజమాన్య పద్ధతులు, ఎరువులు అధిక మోతాదులో వినియోగిస్తే కలిగే నష్టాలు, వరిలో నూతన, అధిక దిగుబడి, సాధించే రకాలు, పచ్చి రొట్టె ఎరువుల వాడకం, జీవన ఎరువులు విత్తనానికి పట్టించి విత్తనానికి సంబంధించిన ట్రీట్మెంట్ ను డెమో ద్వారా చూపించడం జరిగింది. డా.వసంత, డా.పుష్పవల్లి, డా.స్వర్ణలత, డా.వరప్రసాద్ పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## వ్యవసాయ అధికారిణి అర్చన, ఏఈవోలు సుమిత, తేజస్విని సీనియర్ వీడియో జర్నలిస్టు తౌహీద్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్. నగర నిజం మే 25 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు ) మహబూబ్నగర్ బోయపల్లి గేట్ చెందిన సీనియర్ వీడియో జర్నలిస్టు తౌహిద్ శనివారం రోజున ఉదయం ఆకస్మికంగా మరణించారు. ఆ విషయాన్ని స్థానిక పాత్రికేయుల ద్వారా తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బోయపల్లి గేట్ వద్ద గల మజీద్ లో తౌహిద్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని, తౌహిద్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు ఫయాజ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు సాదుల్లా, ప్రవీణ్ కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నరేందర్ చారి, నరేందర్ గౌడ్, చింతకాయల రవి, వెంకటేష్, సతీష్, రామకొండ, షాబుద్దిన్, తదితరులు ఉన్నారు.

## ఇన్ముల్ నర్వ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ ప్రతినిధి మే 24 నగర నిజం కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నర్వ గ్రామంలో మైక్రోసాఫ్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ హాజరై క్రికెట్ టోర్నమెంట్ గెలుపొందిన వారికి .విన్నర్ టీం పెంజర్ల, గ్రామంలో రన్నర్ టీం ఇన్ముల్ నర్వ గ్రామం టీంలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి తో కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..విద్యతో పాటు క్రీడలకు సైతం సమయం కేటాయించాలని లేనట్లయితే విద్యార్థులకు మానసిక ఒత్తిడి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ చందన,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగల్లా హరినాథ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవికుమార్ గుప్తా,కాజు,మాజీ ఉపసర్పంచ్ దయానంద గుప్తా, మెడికల్ షాప్ కోర్ర రవి,ప్రేమ్ కుమార్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన




- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి కేతపల్లి రవి

వనపర్తి జిల్లా: నగర నిజం మే 25 పానుగల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ వనపర్తి ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా శనివారం రోజున విషయం తెలుసుకున్న పానుగల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. మాజీ జడ్పీటీసీ కేతేపల్లి రవి పరామర్శించి న. బహుదూర్ గూడెం గ్రామానికి చెందిన. రాములు కు ఆపరేషన్ కావడం జరిగింది. చికిత్స పొందుతుండగా మనో ధైర్యాన్నించారు. కల్పించడం అదేవిధంగా కేతేపల్లి గ్రామానికి చెందిన నరేష్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి మనో ధైర్యాన్నించారు. డాక్టర్లతో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు , ఆయనతోపాటు దర్గా నాయుడు,కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నిజమైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వండి

- గ్రామాలలో కాంగ్రెస్ నాయకులదే హవా
- పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి
- యాచారం మాజీ జెడ్పీటీసీ కందుకూరి రామచంద్రయ్య



ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు సరైన నిబంధనలు పాటించి నిజంగా ఇల్లు లేని పేదవాళ్ళను గుర్తించాలని యాచారం మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందుకూరి రామచంద్రయ్య కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో నిజమైన నిరుపేదలకు ఇల్లు లేని వారందరికీ సొంత ఇంటి స్థలం ఉండి ఇతరుల ఇండ్లల్లో అద్దెకు ఉంటున్న వారికి మొదటగా ప్రాధాన్యత కల్పించాలన్నారు. నిజమైన నిరుపేదలకు ఇండ్లు కేటాయించకుండా కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇండ్లను మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## నేడు కొత్తూరు మున్సిపాలిటీ 6వార్డు ఎమ్మెల్యే శంకర్ రాక.

- తెలిపిన కౌన్సిలర్ హేమా దేవేందర్ ముదిరాజ్,




షాద్నగర్ ప్రతినిధి మే 24 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రానికి మదాని మైసమ్మ ఆలయం వద్ద ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి ఘనంగా సన్మాన కార్యక్రమం మరియు ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు యువకులు పాల్గొని విజయవంతం చేయగలరని కౌన్సిలర్ ఆరో వార్డ్ కౌన్సిలర్ హేమా దేవేందర్ ముదిరాజ్ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- తుర్కయంజాల్ సహకార సంఘం డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి



ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని గుర్తు చేశారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో ఎక్కువ తూకం తూకం వేసి రైతులను మోసం చేయొద్దన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నవడ్లకు రూ.500 భోనస్ ప్రకటించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏ - గ్రేడ్ ధాన్యానికి రూ.2,320, బీ - గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికి రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు చెప్పారు. రైతులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ జనరంజక పాలన కొనసాగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొనసాగుతున్న ప్రజాపాలనను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. సంక్షేమాన్ని అడ్డుకుంటున్న పార్టీలను ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలకు ప్రజలే తగిన రీతిలో గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. రైతులంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు.

## గ్రేటర్ వద్దు....మున్సిపాలిటీయే ముద్దు

- శంషాబాద్ నేతల మనోగతం
- గ్రేటర్ లో విలీనమైతే తమ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని నేతల ఆందోళన
- విలీనంతో పన్ను పోటు తప్ప ప్రయోజనం లేదంటున్న మాజీ సర్పంచులు







రాజేంద్రనగర్, మే 24(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు శివారు గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదన పట్ల సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలను గ్రేటర్ లో విలీనం చేస్తే తమ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని అధికార కాంగ్రెస్ పార్టీ సహా అన్ని రాజకీయ పక్షాలకు చెందిన నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు గ్రామ పంచాయతీలను మహానగరంలో కలిపేస్తే తమ సమస్యలను పరిష్కరించేందుకు నాయకులు అందుబాటులో ఉండరని ప్రజలు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ జంట నగరాలు కాంక్రీట్ జంగిల్ గా మారిన నేపథ్యంలో మహానగరం పరిధిని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న మున్సిపాలిటీలతో పాటు గ్రామపంచాయతీలను సైతం మహానగరం లో విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే శివారు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం పట్ల అన్ని వర్గాలనుండి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. సాక్షాత్తు అధికార పార్టీతో సహా అన్ని రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు మహానగర విలీన ప్రతిపాదన పట్ల వ్యతిరేక స్వరం వినిపిస్తున్నారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు ఉంటే స్థానిక సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయని వారు అభిప్రాయపడుతున్నారు. తమకు ఏ చిన్న కష్టం వచ్చినా కౌన్సిలర్ నుండి వార్డు మెంబర్ స్థాయి వరకు నాయకులు అందుబాటులో ఉంటే వారికి తమ గోడు చెప్పుకోవచ్చునని వాపోతున్నారు. అయితే మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేస్తే తమకు నాయకులు అందుబాటులో లేకుండా పోతారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ లో విలీనంతో ఆయా గ్రామాల్లో రాజకీయ నాయకుల భవిష్యత్తు ప్రశ్నార్ధకం కానుంది. ప్రధానంగా ద్వితీయ శ్రేణి నాయకత్వం లేకుండా పోతుందని ఆందోళన చెందుతున్నారు.20, 25 మంది కౌన్సిలర్లు ఉన్నచోట ఒక్క కార్పొరేటర్ ఏర్పడితే మిగతా వారి పరిస్థితి ఏమిటని అధికార పార్టీ సహా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మనోవేదన చెందుతున్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీ చైర్మన్ల తోపాటు గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగిసి ఏడాది కాలం కావడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయి. అధికారుల ఏలుబడిలో సమస్యలు పరిష్కారం కాకపోతుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



- గ్రేటర్ లో విలీనం వల్ల గ్రామాల్లో సమస్యలు పేరుకు పోతాయి - శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్

శివారు మున్సిపాలిటీలతో పాటు గ్రామపంచాయతీలను ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడం వల్ల గ్రామాల్లో సమస్యలు పేరుకు పోతాయని శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ వాపోయారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ వ్యవస్థ ఉంటే ఆయా కాలనీలకు చెందిన ప్రజానీకం ప్రతి చిన్న సమస్యను తమ వార్డు కౌన్సిలర్ లేదా వార్డు మెంబర్ దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు. అయితే మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలను గ్రేటర్ లో విలీనం చేయడం వల్ల ప్రజలు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడే అవకాశం ఉందని బండి గోపాల్ యాదవ్ అభిప్రాయపడ్డారు. 25 మంది కౌన్సిలర్ల బాధ్యత ఒక్క కార్పొరేటర్ పై పడితే ప్రతి చిన్న సమస్యను పరిష్కరించే సమయాన్ని కార్పొరేటర్ కేటాయించలేకపోతారని, దీనివల్ల గ్రామాల్లో సమస్యలు పేరుకు పోతాయని బండి గోపాల్ యాదవ్ అభిప్రాయపడ్డారు.

- ప్రజలకు పన్నుల భారం తప్ప ఒరిగేదేమీ లేదు - గుర్రం చిన్న అనంతరెడ్డి, సతీష్ యాదవ్, చెన్నం అశోక్

ప్రభుత్వం శివారు మున్సిపాలిటీలతో పాటు గ్రామ పంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడంవల్ల ప్రజలపై పన్నుల భారం తప్ప ఒరిగేదేమీ ఉండదని చిన్న గోల్కొండ మాజీ సర్పంచ్ గుర్రం పద్మావతి అనంతరెడ్డి, గొల్లపల్లి మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్, హమీదుల్లా నగర్ మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్ అభిప్రాయపడ్డారు. గ్రామపంచాయతీ వ్యవస్థలోనే నిరుపేద ప్రజానీకం టాక్స్ ల భారాన్ని మోయలేక పోతున్నారని వారు పేర్కొన్నారు. శంషాబాద్ మండలం లోని చిన్న గోల్కొండ, రషీద్ గూడ, హమీదుల్లా నగర్, చిన్న గోల్కొండ, బహదూర్ గూడ, పెద్ద గోల్కొండ, ఘాన్సీ మియా గూడ గ్రామపంచాయతీలు ఇప్పటికీ గ్రామీణ వాతావరణం లో ఉన్నాయని, అలాంటి గ్రామీణ వ్యవస్థను మహానగరంలో విలీనం చేస్తే ప్రజలకు పన్నుపోటు తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని గుర్రం పద్మావతి అనంతరెడ్డి, చెన్నం అశోక్, వట్టెల సతీష్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే గ్రేటర్ హైదరాబాద్ లో గ్రామ పంచాయతీల విలీనంపై ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందని మాజీ సర్పంచులు గుర్రం పద్మావతి అనంతరెడ్డి, వట్టెల సతీష్ యాదవ్ చెప్పారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని శివారు గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలని ప్రతిపాదనను విరమించుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# త్వరలో ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ చేపడతాం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు
- 66 గజాల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలి
- లబ్దిదారులు ఎవరికీ లంచాలు ఇవ్వొద్దు
- పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- దసరా నాటికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి
- బీఆర్ఎస్ హయాంలో పేదలకు తీవ్ర అన్యాయం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- 823 మందికి ఇండ్ల మంజూరు పత్రాల అందజేత



ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) : త్వరలో నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. దసరా నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. శనివారం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని బొంగులూర్ ప్రమీదా గార్డెన్ లో ఆదిభట్ల, తుర్కయంజాల్ మున్సిపాలిటీలకు 823 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదోడి సొంతింటి కల నెరవేరుతుంటే సంతోషంగా ఉందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అంధించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో ఎవరికి కూడా లంచాలు ఇచ్చే అవసరం లేదని పేర్కొన్నారు. అలాంటిది ఎదైనా జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి వాళ్ళను క్షమించేధి లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడిపై వంటగ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకునప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎవరైనా ఇబ్బంది పెడితే నేరుగా తమకు ఫోన్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం విడతల వారీగా రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని చెప్పారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా అందిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 20 వేల ఇళ్లు నిర్మిస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. కేవలం 66 గజాల్లోనే ఇంటి నిర్మాణం ఉండాలన్నారు. లబ్ధిదారులు ఇళ్లను 45 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. మంజూరు పత్రాలు అందుకున్న వారు వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరారు. దసరా నాటికి పూర్తి చేసి, గృహ ప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను వెలికి తీస్తున్నామని, త్వరలోనే భూమిలేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని చెప్పారు. అర్హత ఉండి ఇల్లు రానివారికి రెండో విడతలో మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డీసీ నాయక్, ఆర్డీవో అనంత రెడ్డి, కమీషనర్లు బాలకృష్ణ, అమరేందర్ రెడ్డి, ఏసీపీ కేవీవీ రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ మహిపాల్, మాజీ ఎంపీపీ లక్ష్మీపతి గౌడ్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# హైవే విస్తరణ నిర్మాణంలో నష్టపోయిన బాధితులకు కృషి చేస్తా

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన బాధితులు
- హైవే విస్తరణ బాధితులకు పరిహారం కోసం కృషి చేస్తా
- నష్టపోయిన వారు క్యాంపు ఆఫీసులో దరఖాస్తులు ఇవ్వండ
- ి ఎమ్మెల్యే బాధితులకు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది
- హౌసింగ్ బోర్డు నుంచి వంద పడకల ఆస్పత్రి వరకూ పరిహారానికై యత్నం
- బీఆర్ఎస్ వాళ్ల ఇళ్ల కోసమే హైవే అలైన్ మెంట్ ను లక్ష్మారెడ్డి మార్చారు
- అన్నిచోట్లా పరిహారం ఇచ్చి జడ్చర్లలో ఇవ్వకపోయినా మాజీ ఎమ్మెల్యే పట్టించుకోలేదుభూములు, ప్లాట్లపై ఉన్న శ్రద్ధ లక్ష్మారెడ్డి కి నియోజకవర్గ అభివృద్ధిపై లేదు
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల, మే 24: 167 వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా జడ్చర్ల పట్టణ పరిధిలో నిర్మాణాల తొలగింపుతో నష్టపోయిన బాధితులకు పరిహారం ఇప్పించడానికి ప్రయత్నిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. దీని కోసం బాధితులందరూ తమ దరఖాస్తులను తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. గతంలో ఉన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన పార్టీ నేతల ఇళ్లను కాపాడుకోవడానికి హైవే అలైన్ మెంట్ మార్చారని ఆరోపించారు. ఇతర ప్రాంతాల్లోని హైవే బాధితులకు పరిహారం ఇచ్చిన కేంద్రం, జడ్చర్లకు మాత్రం పరిహారం ఇవ్వకపోయినా కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. జడ్చర్ల పట్టణంలోని 20వ, 2వ వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సందర్భంగా అనిరుధ్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి మొదలుకొని కల్వకుర్తి రోడ్డులోని జడ్చర్ల వంద పడకల ఆస్పత్రి వరకూ ఉన్న ఇళ్లు, భవనాలను తొలగించడం జరిగిందని, అయితే ఇతర ప్రాంతాల్లో ఇళ్లు కొట్టేసినప్పుడు నష్టపరిహారం ఇచ్చారని, కానీ జడ్చర్ల పట్టణంలో మాత్రం పరిహారం ఇవ్వకపోయినా గతంలో ఉన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. దీని కోసం కనీసం ఒక లేఖ అయినా ఇచ్చారా అని నిలదీసారు. ఈ విషయం గురించి తాను ఎన్నికలకు ముందు కూడా మాట్లాడానని గుర్తు చేసారు. ప్రస్తుతం జాతీయ రహదారుల విభాగం అధికారులతో ఈ విషయం గురించి తాను మాట్లాడానని, జడ్చర్ల పట్టణంలో నష్టపోయిన బాధితులకు పరిహారం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసానని తెలిపారు. గతంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన కార్యకర్తకు సంబంధించిన ఇల్లు కొట్టాల్సి వస్తుందని నేషనల్ హైవే డిజైన్ మార్చారని, ఈ కారణంగానే రోడ్డుకు ఒక వైపు ఎక్కువగా కొట్టేసి, మరోవైపు తక్కువగా కొట్టారని ఇదెక్కడి న్యాయమన్నారు. ఇప్పుడు అఖిల పక్షం సమావేశం పెట్టుకున్నప్పుడు గతంలో ఎవరి ఇళ్లు పోకూడదని హైవే అలైన్ మెంట్ మార్చారో గుండెలపై చేయి వేసుకొని ఆలోచించాలని అనిరుధ్ రెడ్డి హితవు పలికారు. ఈ అలైన్ మెంట్ మార్చినప్పుడు లక్ష్మారెడ్డి ఏం ఆలోచించారని, ఈ విషయంగా అసలు ఆయనకు అవగాహన ఉందా? అని విమర్శించారు. ప్రభుత్వ భూములకు, దేవుని భూములకు ఎన్వోసీలు తెచ్చుకోవాలి, ప్లాటింగ్ చేసి ఎలా అమ్ముకోవాలనే ఆలోచన తప్ప నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే ఆలోచన కూడా మాజీ ఎమ్మెల్యేకు లేదని దుయ్యబట్టారు. ఈ కారణంగా నష్టపోయిన వారికి పరిహారం ఇప్పించడానికి తాను ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. దీని కోసం రహదారి విస్తరణలో నష్టపోయిన జడ్చర్ల పట్టణ వాసులు తమ వివరాలతో కూడిన దరఖాస్తులను తన క్యాంపు కార్యాలయంలో అందించాలని కోరారు. ఈ విషయాన్ని తాను కేంద్ర జాతీయ రహదారుల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితులందరికీ పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఆరో వార్డులో హై టెన్షన్ వైర్ల మళ్లింపు బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి కొత్తూరు మాజీ ఎంపిటిసి బి దేవేందర్ యాదవ్



షాద్నగర్ ప్రతినిధి మే 24 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీలోని ఆరో వార్డులో హై టెన్షన్ వైర్ల మళ్లింపు విషయంలో బిఆర్ఎస్ నాయకులు శనివారం పాపిరస్ పోర్ట్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసిన కొత్తూరు మాజీ ఎంపీటీసీ బి దేవేందర్ యాదవ్ నిర్వహించి ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి బి దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ..ఆరో వార్డులో 33 కెవి హై టెన్షన్ వైర్ల మళ్లింపు ప్రక్రియ గత బిఆర్ఎస్ హయాంలోనే ప్రారంభమైందని చెప్పారు. ఎన్నికల కంటే ముందే 8 స్తంభాలు దానికి సంబంధించిన వైర్ల పని ప్రారంభించామని చెప్పారు.ఆ తర్వాత ఎలక్షన్ కోడ్ రావడంతో ఆ పనులు ఆగిపోయాయని వివరించారు. అనంతరం కాంగ్రెస్ వారు హైవే అవతలి నుంచి ఇవతలకి లైన్ షిఫ్టింగ్ వైర్లు పైకి లేపేందుకు స్టాండ్ అమర్చే పనులు చేశారని చెప్పారు.అయితే వీటన్నింటికీ గత ప్రభుత్వ హయాంలోనే డిడి కట్టామని కాంట్రాక్టర్ కూడా అప్పుడున్న వారే ఇప్పుడు ఉన్నాడని చెప్పారు.కేవలం ఎన్నికల కోడ్ రావడం వల్లే తాము పనులను ఆపామని చెప్పారు.ఇప్పుడు అక్కడ ఉన్న కౌన్సిలర్ ఇంటింటికి వెళ్లి ఈ పనులన్నీ తామే చేస్తున్నామని చెబుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్స్ మాదారం నరసింహ గౌడ్, సోమ్లా నాయక్, బ్యాగరి ప్రసన్న లత యాదయ్య,మాజీ ఎంపిటిసి జంగ గళ్ళ కృష్ణయ్య,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల లక్ష్మయ్య,పేపర్ యాదయ్య,సిటీ కేబుల్ వెంకటేష్,రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# హై టెన్షన్ వైర్ల మళ్లింపు ప్రక్రియను మేమే పూర్తి చేశాం సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతాం

- నా సొంత నిధులతో కొన్ని పనులు చేశాను ఆరో వార్డు కౌన్సిలర్ వీరమోని హేమాదేవేందర్ ముదిరాజ్




షాద్నగర్ ప్రతినిధి మే 24 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ ఆరో వార్డు కౌన్సిలర్ హేమాదేవేందర్ ముదిరాజ్ స్పష్టం చేశారు.కొత్తూరు మున్సిపాలిటీ ఆరో వార్డులో 33 కెవి హై టెన్షన్ వైర్ల మళ్లింపు పూర్తయిన సందర్భంగా శనివారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో హై టెన్షన్ వైర్ల మళ్లింపు ప్రక్రియను మధ్యలోనే ఆపివేసిందని చెప్పారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో దానిని పూర్తి చేసి వార్డు ప్రజలను హై టెన్షన్ వైర్ల ఇబ్బంది నుంచి దూరం చేశామని చెప్పారు.సమస్యను చివరి వరకు ఎవరు పరిష్కరిస్తే వారికే క్రెడిట్ దక్కుతుందని చెప్పారు.కాంగ్రెస్ హయాంలో హై టెన్షన్ విద్యుత్ వైర్ల సమస్య పూర్తిగా పరిష్కారమైందని అన్నారు. అందుకే సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతామని అన్నారు.మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తమ వార్డును అభివృద్ధి చేయలేదని తాము ఎప్పుడూ చెప్పలేదని అన్నారు.మున్సిపాలిటీలో కొన్ని పనులను తన సొంత నిధులతో చేశానని వాటిని తప్పకుండా చెప్పకుంటానని చెప్పారు.గత ప్రభుత్వ ఆయాయంలో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలకు తనను ఆహ్వానించలేదని విమర్శించారు.

# కూకట్పల్లిలో ప్రెస్ క్లబ్ స్థలం మరియు నిర్మాణం కొరకు శేరి సతీష్ రెడ్డికి వినతి పత్రం

- అందజేసిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య.



కూకట్పల్లి మే 24:(నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలం మరియు నిర్మాణం కొరకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని,శనివారం రోజు ఉదయం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డికి కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకుని జర్నలిస్టులకు అందుబాటులోకి వెంటనే తీసుకువస్తానని,అలాగే జర్నలిస్టులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడంతో పాటు హెల్త్ కార్డులు,ఇన్సూరెన్స్ అందిస్తామని,సమాజంలో జర్నలిస్టులు గౌరవప్రదంగా జీవించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పీ.వీ నాగరాజు,అడ్వైజర్ బి. కిషోర్ చారి, కో-ఆర్డినేటర్ ఎం.కళ్యాణ్ చక్రవర్తి, కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,వి.సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. లక్ష్మి, కల్చరల్ సెక్రటరీ కాసాని రంజిత్ కుమార్, ఈసీ మెంబర్ రవీందర్ రెడ్డి, వీర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం







గజ్వేల్ మండలం, మే,24,(నగర నిజం): గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రిమ్మనగూడ గ్రామంలో నిర్వహించడం జరిగింది.
గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా అక్కన్నపేట ఈ సందర్భంగా మాట్లాడుతూయుక్త వయసులో ఉన్న యువతి యువకులపై తల్లిదండ్రులు ఒక కన్నేసి ఉంచాలని సూచించారు స్కూలుకు వెళుతున్నారా కాలేజీకి వెళు తున్నారా ఇంకెక్కడైనా తిరుగుతున్నారా నిఘా ఉంచడం చాలా ముఖ్యమన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి మోహన్ మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి ఆశ, భయము, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి, బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు, అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ డీటెయిల్స్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు.క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు,ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దుమూఢనమ్మకాలు, చేతబడులు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు శ్యాంసుందర్, ప్రసాద్, బిక్షపతి, నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు గ్రామ యువతి యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం
తెలుగు దిన పత్రిక
25 ఆదివారం,మే,2025

# గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ వేడుకలు...



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,24,(నగర నిజం): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణ కేంద్రంలో తిరంగా ర్యాలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల అంగడి హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ జెండాలు పట్టుకొని ర్యాలీ ప్రారంభమై ఇందిరా పార్క్ చౌరస్తా మీదుగా పిడిచేట్ రోడ్డులో గల వివేకానందుడి విగ్రహం ముందు నుండి మున్సిపల్ కార్యాలయం వద్ద ముగింపు చేయడం జరిగింది. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ మరియు నియోజకవర్గ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్ ఉగ్రవాదులను దేశ మహిళా మూర్తుల నుదుటన సింధూరాన్ని దూరం చేసినందుకు ఆపరేషన్ సింధూర పేరిట పాకిస్తానీ ఉగ్రవాదులను భారత సైన్యం హతమార్చడం జరిగిందన్నారు. మహిళల భర్తలను చంపి మోడీకి చెప్పుకో అన్నందుకు శ్రీ నరేంద్ర మోడీ గారు పాకిస్థానీ ఉగ్రవాదులకు మహిళా జవాన్లతోటే ఉగ్రవాదాలను హతమార్చారు అన్నారు. భారత సైన్యానికి వారు చేస్తున్నటువంటి కృషికి ప్రజలందరూ వారికి ఎన్నటికీ రుణపడి ఉంటామన్నారు. ఆపరేషన్ సింధూర్ ఇది కేవలం ట్రయల్ మాత్రమే ముందుంది అసలైన యుద్ధమని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ , రాష్ట్ర నాయకులు ఏళ్ళు రామిరెడ్డి, ఎరుపుల వెంకటరమణ, నలగామ శ్రీనివాస్, నందన్ గౌడ్, గురవారెడ్డి, సింగం సత్తయ్య, కుడిక్యాల రాములు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమా, నియోజకవర్గ నాయకులు బండారి మహేష్, నియోజకవర్గ మండలాల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ,కొండపాక నీల సత్యం, ములుగు లక్ష్మణ్ గౌడ్ ,జగదేపూర్ ఐలయ్య యాదవ్, కుకునూరుపల్లి సంపత్ రెడ్డి, వర్గల్ తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, గర్నెపల్లి కృష్ణమూర్తి, పెంద్యాల శ్రీనివాస్, మన్నె శ్రీనివాస్ ,శ్రీరామ్, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, నత్తి శివకుమార్, బారు అరవిందు, నాయని సందీప్, మహిళ నాయకురాలు కట్ట భాగ్యలక్ష్మి, సుమతి, రాణి ,మమత, భక్తమాల, మరియు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ...



కూకట్పల్లి మే 24,(నగర నిజం ప్రతినిధి) :తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే 25 వసంతాల మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన గోడపత్రికను టీయూడబ్ల్యూజే కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కూకట్పల్లి ప్రెస్ క్లబ్ వద్ద ఆవిష్కరించడం జరిగింది. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్, టియుడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్షుల నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహిరు నాగరాజు , సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలను ఏకతాటి పైకి తీసుకొచ్చి స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. టీజేఎఫ్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జరిగే వేడుకలను విజయవంతం చేయాలని జర్నలిస్టు మిత్రులందరికీ పిలుపునిచ్చారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూకట్పల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే నాయకులు వి భాస్కరాచారి, కైలాష్ నేత,జాషువా, ఆనంద్ రావు, తేళ్ల హరికృష్ణ, దాదే వెంకట్, బొమ్మ గోపి లక్ష్మణ్ గౌడ్, హరికుమార్ చౌదరి, షబ్బీర్, కుల్లరాజు, శ్రీనివాస్ రెడ్డి, హరి, చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో... విస్తృతంగా లయన్స్ క్లబ్ సామాజిక సేవలు

- లయన్స్ క్లబ్ ప్రపంచంలోనే అత్యంత అతిపెద్ద సేవా సంస్థ
- పేద విద్యార్థులు, ప్రజల అవసరాలు తీర్చడమే ప్రధాన లక్ష్యం
- కరోనా వంటి కష్టకాలంలో విస్తృతంగా సామాజిక సేవలు
- శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే, 24,(నగర నిజం): అంతర్జాతీయ స్థాయిలో సామాజిక సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ పేద విద్యార్థులు, ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ చైర్మన్ ఉప్పల మెట్టయ్య గుప్త, లయన్స్ క్లబ్ ఆఫ్ విజ్డం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థగా కీర్తి గడిచిన లయన్స్ క్లబ్ కొన్ని దేశాలతో భాగస్వామ్యం కలిగి ఉండడం విశేషమని స్పష్టం చేశారు. ముఖ్యంగా పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ఉచిత కంటి వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, అర్థాకలితో అలమటిస్తున్న వారికి నిత్యవసర వస్తువులు, పోషక పదార్థాల పంపిణీ, అనాథ పిల్లలకు వివిధ రకాల సేవలు, ఎంచుకున్న రంగాల్లో యువతను ప్రోత్సహించడం, పల్లెలు, గ్రామీణ పాఠశాలలను దత్తత తీసుకోవడం వంటి కార్యక్రమాలు చేపడుతూ పేద ప్రజల మన్ననలు పొందుతున్న తెలిపారు. అంతేకాకుండా కరోనా వంటి కష్ట కాలంలో లయన్స్ క్లబ్ అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని చెప్పారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఉప్పల మెట్టయ్య గుప్త మాట్లాడుతూ తనకు రెండవసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ క్లబ్ ఆఫ్ స్నేహ గజ్వేల్ కు పూర్వ వైభవం వచ్చేలా దృష్టి పెడతానని చెప్పారు. పేద విద్యార్థులు, పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ లయన్స్ క్లబ్ గవర్నర్ మామిడాల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, పూర్వ అధ్యక్షులు దుర్గాప్రసాద్, గోలి సంతోష్ గుప్త, సంజయ్ గుప్త, లయన్ బాల చంద్రం,నేతి శ్రీనివాస్ గుప్త, పరమేశ్వరా చారి, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు




# దళితులు, ఎస్టీలు, బీసీలు బలహీన వర్గాల వైపు ఉంటారా!దొరవైపు ఉంటారా!.

- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమాధానం చెప్పాలి
- చౌదర్పల్లి సర్వేనెంబర్ 294లో దళితులకు, ఎస్టిలకు, బీసీలకు చెందిన అసైన్డ్ భూములు ఉన్నవి
- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దళితులకు, ఎస్టీలకు, బీసీలకు తిరిగి భూములు ఇప్పియ్యాలే
- చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురించి అవాకులు చావాకులు మాట్లాడటం తగదు
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్




అక్బర్ పేట భూంపల్లి మండలం , మే,24,(నగర నిజం): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ నిన్నటి రోజున ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో 294 సర్వే నెంబర్లు కేవలం వడ్డే కులస్తులు (బీసీలు) మాత్రమే ఉన్నారని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని తెలుపడం చాలా బాధాకరమైన విషయమని తెలిపారు. వెట్టి చాకిరి నిర్మూలన చట్టం కింద 294 సర్వే నెంబర్ లో ప్రభుత్వము దళితులకు, ఎస్సీలకు, బీసీలకు ఈ యొక్క భూమిని ధర్మాజీపేట మరియు చౌదర్పల్లి గ్రామాలకు చెందిన దళితులు, ఎస్టీలు, బీసీలు ఇచ్చిందని తెలిపారు. దళితులు, ఎస్టీలు, బీసీల బలహీన వర్గాల యొక్క అసైన్డ్ భూమిని పట్టాగా మార్చుకొని మళ్లీ దొరలు అన్యాయం చేస్తున్నారని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా ఉన్న బక్కి వెంకటయ్య ఈ వర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దళితులు, ఎస్టీలు, బీసీల బలహీన వర్గాల వైపు ఉంటారా లేదా దొర వైపు ఉంటారా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చెప్పాలని డిమాండ్ చేశారు. వారి యొక్క అసైన్డ్ భూములను తిరిగి వారికి ఇప్పించాల్సిందిగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ని కోరారు. తాను రాజ్యాంగబద్ధమైన పరిధిలో ఉన్నానని తనకు రాజకీయాలు అంట గట్ట వద్దని చెప్పడం దుబ్బాక నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. నిన్న ప్రెస్ మీట్ పెడుతూ కూడా దుబ్బాక బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటి పెట్టడం మీరు బిఆర్ఎస్ పార్టీకి ఊడిగం చేస్తున్నట్లు ఉందని తెలిపారు. రోజు మీరు బిఆర్ఎస్ పార్టీ నాయకులతోటి చేస్తున్న రాజకీయ కార్యకలాపాలను దుబ్బాక నియోజకవర్గం ప్రజలు గమనిస్తున్నారని, ఇకనైనా చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురించి అవాకులు చివాకులు మాట్లాడడం బందు చేసి చౌదర్పల్లి సర్వేనెంబర్ 294 అసైన్డ్ భూములను దళితులకు, ఎస్సీలకు, బీసీలకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, తాజా మాజీ ఎంపిటిసి అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఉత్తం నరేష్, మిద్దె ఎల్లా గౌడ్, గడ్డం యాదగిరి, చుక్క పరుశరాములు తదితరులు పాల్గొన్నారు

# పీవీఎన్ఆర్ పై ప్రాణాలు కోల్పోయిన బైక్ రైడర్

- ట్రాఫిక్ పోలీసులు వద్దని వారించినా పీవీ ఎక్స్ ప్రెస్ వే పైకి దూసుకెళ్లిన రైడర్
- డివైడర్ ను ఢీ కొట్టడం తో ప్రమాదం
- రైడర్ మృతి, మరో యువకుడికి తీవ్ర గాయాలు
- మృతుడు రాజశేఖర్ గా భావిస్తున్న ట్రాఫిక్ పోలీసులు





రాజేంద్రనగర్, మే 24(నగరనిజం ప్రతినిధి):పీవీ ఎక్స్ ప్రెస్ వే పై ద్విచక్ర వాహనాలకు అనుమతి లేదు.... ఎక్స్ ప్రెస్ వే పై ప్రయాణించి విలువైన ప్రాణాలు తీసుకోవద్దు అంటూ ట్రాఫిక్ పోలీసులు నెత్తి... నోరు బాదుకుంటున్నా బైక్ రైడర్లు డోంట్ కేర్ అంటున్నారు.... వద్దు.. వద్దని వారిస్తున్నా పట్టుకోండి చూద్దాం అంటూ బైకుల తో పీవీఎన్ఆర్ పైకి రయ్.. రయ్ మంటూ దూసుకెళు తున్నారు. ఫలితం.....రెప్పపాటులో జరిగే ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా శనివారం నాడు రాజేంద్రనగర్ పరిధి లోని పీవీఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ వే పై జరిగిన బైక్ ప్రమాదం బైక్ రైడర్లకు స్వీట్ వార్నింగ్ అని చెప్పక తప్పదు. ట్రాఫిక్ పోలీసులు వద్దని వారిస్తున్నా పట్టించుకోకుండా బైకుతో పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే పైకి ద్విచక్ర వాహనం తో దూసుకెళ్లిన ఓ యువకుడు బైక్ పై నుండి జారిపడి ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపింది. బైక్ పై ప్రయాణిస్తున్న మరో యువకుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యాడు. మృతుడు రాజశేఖర్ గా భావిస్తున్నట్లు రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ తెలిపారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం నాడు ఇద్దరు యువకులు ఆరాంఘర్ నుండి మెహదీపట్నం వైపు రాయల్ ఎన్ ఫీల్డ్ బైక్ పై బయలుదేరారు. అయితే వీరిని గమనించిన ట్రాఫిక్ పోలీసులు... ద్విచక్ర వాహనానికి అనుమతి లేదు అంటూ బైకును అడ్డుకోవడానికి ప్రయత్నించారు.ఇంకేముంది...పట్టుకోండి చూద్దామంటూ రైడర్లు పీవీఎన్ఆర్ పైకి రయ్ రయ్ మంటూ దూసుకెళ్లారు. బైకుకు సౌండ్ సిస్టమ్ ను అమర్చుకున్న యువకులు... పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ గాలిలో తేలిపోయారు. ఫలితం 200 మీటర్ల దూరం ప్రయాణించగానే బైక్ అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టి పల్టీ కొట్టింది. దీంతో బైక్ నడుపుతున్న యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా... వెనక సీటు లో కూర్చున్న మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. చనిపోయిన యువకుడు రాజశేఖర్ గా భావిస్తున్నట్లు సీఐ రాజేందర్ గౌడ్ వెల్లడించారు. ప్రమాదం నేపథ్యంలో పీవీ ఎక్స్ ప్రెస్ వే పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు... మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# బైకుతో పీవీఎన్ఆర్ పై ప్రయాణిస్తే ప్రాణాలు కోల్పోతారు - రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ రాజేందర్ గౌడ్

- బైక్ రైడర్లకు సీఐ రాజేందర్ గౌడ్ స్వీట్ వార్నింగ్
- ట్రాఫిక్ పోలీసుల హెచ్చరికలను యువత భేఖాతరు చేస్తోందంటూ మండిపడ్డ సీఐ



రాజేంద్రనగర్, మే 24(నగరనిజం ప్రతినిధి):ద్విచక్ర వాహనాలతో పీవీఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ వే పై ప్రయాణిస్తే ప్రాణాలతో చెలగాట మాడటమేనని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలకు ఎక్స్ ప్రెస్ వే పై అనుమతి లేదని ఎన్ని హెచ్చరికలు చేసినా బైక్ రైడర్లు పెడచెవిన పెడుతూ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా శనివారం నాడు రాజేంద్రనగర్ పరిధిలో పీవీ ఎక్స్ ప్రెస్ వే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బైక్ రైడర్ ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆరాంఘర్ వైపు నుండి మెహిదీపట్నం వెళ్లడానికి ఇద్దరు యువకులు బైక్ తో పీవీ ఎక్స్ ప్రెస్ వే పై దూసుకెళ్లారని ఆయన చెప్పారు. అయితే ఆ సమయంలో విధుల్లో ఉన్న తమ ట్రాఫిక్ పోలీసులు వద్దు వద్దని వారిస్తున్నా పట్టించుకోకుండా ప్రయాణించి ప్రమాదానికి గురయ్యారని విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన రైడర్లు బైకు కు సౌండ్ సిస్టమ్ ను అమర్చుకొని విన్యాసాలు చేశారని రాజేందర్ గౌడ్ పేర్కొన్నారు. పీవీ ఎక్స్ప్రెస్ వే మీద ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలకు అనుమతి లేదని, ఇందుకు సంబంధించి ఎంట్రీ పాయింట్ల వద్ద సూచిక బోర్డులు సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రమాదాలు అరికట్టడానికి పీవీ ఎక్స్ప్రెస్ వే పై నిరంతరం ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ కొందరు పోలీసుల హెచ్చరికలను పట్టించుకోకుండా ఎక్స్ప్రెస్ వే పైకి ద్విచక్ర వాహనాలతో దూసుకెళ్తున్నారని సీఐ రాజేందర్ గౌడ్ వివరించారు. ద్విచక్ర వాహనాలతో ఎక్స్ప్రెస్ వే పై ప్రయాణిస్తూ చాలామంది ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.పీవీ ఎక్స్ప్రెస్ వే పై కార్లు వాయువేగంతో దూసుకెళ్తుంటాయని, అలాంటి ఫ్లైఓవర్ మీద బైక్ రైడర్లు విన్యాసాలు చేయడం తగదన్నారు. బైక్ తో ఎక్స్ప్రెస్ వే పై ప్రయాణించడం అంటే ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని సీఐ రాజేందర్ గౌడ్ హెచ్చరించారు. ఇప్పటికైనా యువత ట్రాఫిక్ పోలీసుల హెచ్చరికలను పరిగణలోకి తీసుకొని ద్విచక్ర వాహనాలతో పీవీ ఎక్స్ప్రెస్ వే పై ప్రయాణించడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ





కల్వకుర్తి: నగర నిజం మే 25 కల్వకుర్తి నియోజకవర్గ మండలంలోని ముకురాల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో శనివారం నాడు గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు , కల్వకుర్తి మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బావండ్ల మధు , తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, పూరీ రమేష్,ముకురాల గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రేరయ్య,జంగయ్య, షఫీ,శరత్, మల్లేష్,పరశురాములు, మల్లేష్, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం / నగరనిజం : తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి యొక్క రాగన్నగూడలోని తమ యొక్క ఇంటిలో మే పుష్పం వికసించింది. సంవత్సరానికి ఒక్క సారి మాత్రమే వికసించే ఈ పువ్వు చూపరులను ఎంతో ఆకర్షిస్తోంది. చుట్టుప్రక్కల ఇండ్లల్లోని వాసులు, కాలనీ వాసులు పుష్పాన్ని చూసేందుకు ఆసక్తిని చూపుతున్నారు. పుష్పం వికసించడంతో సామ భీంరెడ్డి కుటుంబ సభ్యులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

- నిజమైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వండి
- గ్రామాలలో కాంగ్రెస్ నాయకులదే హవా
- పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి
- తుర్కయంజాల్ మున్సిపల్ 18వ బీఆర్ఎస్ అధ్యక్షులు తుమ్మలపల్లి వెంకటట్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు సరైన నిబంధనలు పాటించి నిజంగా ఇల్లు లేని పేదవాళ్ళను గుర్తించాలని తుర్కయంజాల్ మున్సిపల్ 18వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో నిజమైన నిరుపేదలకు ఇల్లు లేని వారందరికీ సొంత ఇంటి స్థలం ఉండి ఇతరుల ఇండ్లల్లో అద్దెకు ఉంటున్న వారికి మొదటగా ప్రాధాన్యత కల్పించాలన్నారు. నిజమైన నిరుపేదలకు ఇండ్లు కేటాయించకుండా కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇండ్లను మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూడా వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మోడీ ప్రభుత్వంలో వ్యవసాయ పరిశోధనలకు నిధుల కొరత ఉండదు

## -శివరాజ్ సింగ్-




న్యూఢిల్లీ, మే 24 / నగరనిజం: దేశవ్యాప్తంగా మే 29 నుండి జూన్ 12 వరకు జరుగనున్న లిఅభివృద్ధి చెందిన వ్యవసాయ తీర్మాన ప్రచారంలి ద్వారా సుమారు 1.5 కోట్ల మంది రైతులతో ప్రత్యక్షంగా సంభాషించనున్నట్లు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఈ ప్రచారం కోసం అన్ని ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు.ఈ ప్రచారంను పూరీ శ్రీ జగన్నాథుని భూమి నుండి మే 29న ప్రారంభిస్తారని చెప్పారు. రైతుల అవసరాలను అర్థం చేసుకోవడం, పరిశోధనల ఫలితాలను వారికి అందించడం, వారి సమస్యలపై చర్చించడం కోసం ఈ కార్యక్రమం రూపొందించబడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పూసా శిబిరంలోని సుబ్రహ్మణ్యం హాలులో దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి దేవేశ్ చతుర్వేది, భారత వ్యవసాయ పరిశోధన మండలి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.ఎల్. జాట్, భారత వ్యవసాయ పరిశోధన మండలి పరిధిలోని 113 పరిశోధన సంస్థల ప్రతినిధులు, 731 కృషి విజ్ఞాన కేంద్రాల శాస్త్రవేత్తలు, కేంద్ర-రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చౌహాన్ మాట్లాడుతూ, తాను అధికార సౌకర్యాల కోసం వ్యవసాయ మంత్రి కాలేదని, రైతుల కోసం సేవ చేయడానికి, ఉత్పత్తిని పెంచడానికి, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి, ఆహార భద్రతను నిర్ధారించడానికి, దేశ ఆహార నిల్వలను నింపడానికి, భవిష్యత్తరంలోని వ్యవసాయ ప్రయోజనాలను కాపాడడానికి మాత్రమే అంకితం అయ్యానని తెలిపారు.సమతుల్య ఎరువుల వినియోగం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సరైన పరిశోధన ఫలితాలు, మంచి విత్తనాలు రైతుల ఉత్పాదకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. రైతులు, శాస్త్రవేత్తలు, శాఖ సిబ్బంది మధ్య అనుసంధానాన్ని బలపరచడానికి ఈ ప్రచారం ముఖ్యంగా ఉపయోగపడుతుందని తెలిపారు.వ్యవసాయం హృదయపూర్వక సంబంధాలపై ఆధారపడిన అంశం అని, ఇది మన జీవనోపాధి అని, తన ప్రతి శ్వాసలో వ్యవసాయం ఉందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వం తన శాయశక్తులా కృషి చేస్తోందని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం పరిశోధనలకు అవసరమైన నిధులు సమకూరుస్తుందని పేర్కొన్నారు. ఈ లిప్రచారంలి ఫలితాల ఆధారితంగా ఉంటుందని, ఈ ఖరీఫ్ సీజన్‌లోనే ఉత్పత్తి పెరుగుదల మరియు ఉత్పత్తి వ్యయం తగ్గింపు రూపంలో ఫలితాలు కనిపిస్తాయని తెలిపారు.భారత పరిశోధన సామర్థ్యాన్ని ప్రపంచం ముందుంచేందుకు శాస్త్రవేత్తలు కృషి చేయాలని చౌహాన్ పిలుపునిచ్చారు. ఈ లిప్రచారంలి ముగిసిన తర్వాత దేశం మొత్తం శాస్త్రవేత్తల పట్ల కృతజ్ఞతలు తెలిపుకుంటుందని అన్నారు.ఈ ప్రచారంలో దేశవ్యాప్తంగా ఉన్న 731 కృషి విజ్ఞాన కేంద్రాల శాస్త్రవేత్తలు, భారత వ్యవసాయ పరిశోధన మండలి పరిధిలోని 113 పరిశోధన సంస్థల ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయ శాఖలు, ఇతర శాఖల సిబ్బంది, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ప్రగతిశీల రైతులు పాల్గొంటారని వివరించారు. ఇది 700కు పైగా జిల్లాల్లో జరుగుతుందని పేర్కొన్నారు.ఈ ప్రచారం ప్రధాన లక్ష్యం 1.5 కోట్ల మంది రైతులతో నేరుగా సంభాషించడం అని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- మోదీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్
- బీజేపీలో చేరిన తుర్కయంజాల్ మున్సిపల్ మహిళలు



ఇబ్రహీంపట్నం, మే 24 ( నగరనిజం ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్దంగా ఉండాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పంతంగి రాజు భూపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన మహిళలు ముత్యమమ్మ, మంజుల, ఝాన్సీ, ఈశ్వరమ్మ, సువర్ణలు కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజు భూపాల్ గౌడ్ సమక్షంలో శనివారం బీజేపీలో చేరారు. ఈ మేరకు ఆయన బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజుభూపాల్ గౌడ్ మాట్లాడుతూ... కార్యకర్తలే పార్టీకి బలం, బలగం అన్నారు. భూత్ లెవల్ నుంచి పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మోదీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే బీజేపీ లక్ష్యమన్నారు. మోదీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరడం అభినందనీయమన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవాలని, ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు బచ్చిగల్ల రమేష్, కోంద్రు పురుషోత్తం, బీజేపీ జిల్లా కోశాధికారి కొత్త రామ్ రెడ్డి, జిల్లా నాయకులు కందాల బలదేవ రెడ్డి, మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి, మున్సిపాలిటీ బీజేపీ నాయకులు కొమిరిశెట్టి బిక్షపతి, కొలను రవీందర్ రెడ్డి, కొంతం నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మనం సైతం - దేశం కోసం" నేడు జరగబోయే తిరంగ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొనాలన్న

## డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి




ఎల్.బి నగర్ / నగరనిజం: ఎల్.బి నగర్, మన్సూరాబాద్ లోని రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యాలయంలో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు అధ్యక్షతన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ,సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే "మనం సైతం - దేశం కోసం" కార్యక్రమంలో భాగంగా తిరంగ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.ఈ ర్యాలీ ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు దిల్సుఖ్‌నగర్ బస్ స్టాప్ నుండి ప్రారంభమై కొత్తపేట్ అష్టలక్ష్మి దేవాలయ ఆర్చ్ వరకు కొనసాగుతుందని తెలిపారు. దేశభక్తిని ప్రదర్శించే ఈ ర్యాలీలో మాజీ రిటైర్డ్ జవాన్లు,యువత,కార్యకర్తలు, హిందూ బంధువులు,సమాజంలోని ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ గారు,హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు, బండారి భాస్కర్ గారు,గంగాని శ్రీను గారు,గుండెల కిరణ్ కుమార్ గారు,శ్రీధర్ గౌడ్ గారు,సురేష్ గారు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.మన త్రివర్ణ పతాకం గర్వంగా ఎగురుతూ, దేశభక్తి భావాలను ప్రజల్లో రేకెత్తించేదిగా ఈ ర్యాలీని విజయవంతం చేయాలని కావున అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

# తాండూర్ లో "ఆపరేషన్ సింధూర్" తిరంగా యాత్ర..!!!





నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 24:::: పాకిస్తాన్ పై భారత సైనిక దళాలు అపరేషన్ సిందూర్ ద్వారా విజయం సాధించిన సందర్భంగా తాండూర్ లో అపరేషన్ తిరంగా యాత్రలో ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉప్పొంగింది. శనివారం బీజేపీ, కాంగ్రెస్, బియర్ఎస్ పార్టీలకు అతితంగా పలు సంఘాల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర ర్యాలీ విజయవంతం అయ్యింది.పట్టణంలోని నెహ్రూ గంజ్ రేణుకా ఎల్లమ్మ దేవాలయం నుంచి ర్యాలీ ప్రారంభమయ్యింది. ఈ ర్యాలీలో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ బీజేపీ నాయకులు, కాంగ్రెస్, ఇతర పార్టీల నేతలు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్లు, మాజీ కౌన్సిలర్లు, సంఘాల నాయకులు, యువకులు పాల్గొని మనం దేశం కోసం నేను సైతం అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం పట్టణంలోని ఇందిరా చౌరస్తా వద్ద జాతీయ జెండాను ప్రదర్శిస్తూ మానవ హారం చేపట్టారు. ర్యాలీలో వందే మాతరం, జాతీయ గీతాలను ఆలాపించారు. చౌరస్తాలో భారత మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై హర్షం వ్యక్తం చేస్తూ పాకిస్తాన్ తో పోరాడిన భారత సైనికులకు మద్దతు తెలపడం, భారత సైనిక దళాలకు మనోధైర్యం నింపడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ లు స్వప్న పరిమళ్, కోట్రిక విజయలక్ష్మీ వెంకటయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, జిల్లా నాయకులు కృష్ణ ముదిరాజ్, మనోహర్ రావు, గాజుల శాంతుకుమార్, బంటారం భద్రేశ్వర్, రజనీకాంత్, కాంగ్రెస్ నాయకులు మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సిరలు, బంటు మల్లప్ప, ఆర్యవైశ్య సంఘం నాయకులు అలంపల్లి శ్రీనివాస్, భాను కుమార్ నాయకులు, యువకులు, దేశభక్తులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## నాగోల్ డివిజన్ లో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి పలు కాలనీలో పర్యటించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్



నాగోల్ / నగరనిజం: బండ్లగూడ నుండి శ్రావణి శ్రీ ఎనక్లేవ్ వరకు వేసినటువంటి స్టామ్ వాటర్ పైప్ లైన్ వేసి నెలలు గడుస్తున్న కానీ దాని పైన సీసీ రోడ్లు వేయలేదు, ప్రతిరోజూ ఏదో ఒకటి ప్రమాదాలు జరుగుతున్నాయి.వెంటనే సీసి రోడ్డు వేయాలని అన్నారు..గోల్డెన్ విల్లాస్ దగ్గర డిఆర్ఎఫ్ నుండి సియన్డి ప్లాంట్ వరకు వేస్తునటువంటి బాక్స్ లైన్ పనులు తొందరగా పూర్తి చేయాలన్నారు రానున్నది వర్షాకాలం కాబట్టి తొందరగా పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు.. అలాగే శ్రీనివాస్ ఎంక్లేవ్ నుండి నాగోల్ ధోభీ ఘాట్ వరకు బాక్స్ లైన్ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది..మరియు కొన్ని కాలనీ లో సీసీ రోడ్స్, కమ్యూనిటీ హాల్స్,కి నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ గారిని కార్పొరేటర్ గారు కోరడం జరిగింది.. వారు సానుకూలంగా స్పందించి వెంటనే అన్ని పనులు తొందరగా పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ తీపత్తి యాదయ్య కనకయ్య , నీలిమ, దీపక్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ నాయకులు ఈటల భద్రయ్య, పాల్వాయి సంజీవరెడ్డి,లక్ష్మణ్,పంగ శ్యామ్ కుమార్,వినోద్ యాదవ్ ,రాము గౌడ్,మునీందర్,తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామ ప్రసన్నాంజనేయ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు







కొత్తపేట్/నగర నిజం : కొత్తపేట్ డివిజన్ పరిధిలోని శ్రీ రామలింగేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 7 లో కొలువైన శ్రీరామ ప్రసన్నాంజనేయ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం నాడు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా ఉదయం నుండి విజయ గణపతి స్వామి అభిషేకము, శ్రీ ప్రసన్నాంజనేయ పంచామృత అభిషేకం, 108 కలశాలతో కుంభాభిషేకం, అన్నదాన ప్రసాద వితరణ, సాయంత్రం అర్చనలు, హారతులు, కాలనీ పురవీధుల్లో హనుమాన్ శోభాయాత్ర ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా ఇదే విధంగా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తామని అన్నారు. ఒక హనుమాన్ జయంతే కాకుండా ప్రతి పండుగను కూడా ఎంతో ఐక్యమత్యంగా కాలనీవాసులు, ఆలయ సభ్యులు నిర్వహించుకుంటామని అన్నారు. తమకు అన్ని విధాలుగా సహకరిస్తున్న దాతలకు భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆ ఆంజనేయ స్వామి దయ వల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వనస్థలిపురంలోని శివ దుర్గాదేవి జ్యోతిషాలయంలో చెయ్యి, ముఖము చూసి జ్యోతిష్యం చెప్పబడును



వనస్థలిపురం/ నగర నిజం : వనస్థలిపురం గణేష్ టెంపుల్ సమీపంలో లయోలా స్కూల్ ఎదురుగా కోయ పూజారి పి. సుబ్రహ్మణ్యం రాజు నేతృత్వంలో ఏర్పాటు చేసిన శివ దుర్గా దేవి జ్యోతిషాలయంలో చెయ్యి, ముఖము చూసి జ్యోతిష్యం చెప్పబడుతుంది. ఈ సందర్భంగా కోయ పూజారి సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ 25 ఏళ్ల అనుభవంతో చెయ్యి, ముఖము చూసి జ్యోతిష్యం చెబుతున్నానని అన్నారు. అలాగే అంజనము వేసి చూడబడును అని అన్నారు. అద్భుతమైన జ్యోతిష్యం చెప్పబడునని తెలిపారు. ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కారం చూపబడునని పేర్కొన్నారు. కావున ఒక్కసారి ఇక్కడ విచ్చేసి జ్యోతిష్యం చెప్పచ్చుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9966499399 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

## ఆదం విజయ్ కుమార్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కమిటీ..



నగర నిజం, సికింద్రాబాద్, మే 24: సికింద్రాబాద్ నియోజకవర్గం, అడ్డగుట్ట డివిజన్, కొండారెడ్డి నగర్ లో ఆదం విజయ్ కుమార్ నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, రాష్ట్ర నాయకులు వార్త రాములు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, హైదరాబాద్ కార్యదర్శి మహారాయుడు, తెలంగాణ దండోరా హైదరాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు దొమ్మాటి నాగమణి పాల్గొని, ఆదం విజయకుమార్ కు జ్ఞాపక ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సికింద్రాబాద్ నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేస్తూ, ప్రజాక్షేత్రంలో ఆదం విజయ్ కుమార్ ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి సంతోష్ యాదవ్, బోయిన్ పల్లి మార్కెట్ డైరెక్టర్ ఆమీర్, ప్రీతం, జగదీష్, రవి నాయక్, హమీద్, ఆరిఫ్, అన్ను, పాల్గొని, కేక్ కట్ చేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సికింద్రాబాద్ నియోజకవర్గంలో అన్నా అని పిలిస్తే నేనున్నాను అని భరోసా ఇచ్చే నాయకుడు ఆదం విజయ్ కుమార్ అని అన్నారు. వారు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలనీ, ఆ భగవంతుడు అన్ని విధాలుగా శక్తి కలిగించాలని, ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరుకున్నారు. మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు భారీగా హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## సితాఫలమండి మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్ కుమార్ జన్మదినవేడుకల్లో సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..



నగరనిజం, సికింద్రాబాద్, మే 23 : సికింద్రాబాద్ నియోజకవర్గం, అడ్డగుట్ట డివిజన్, కొండారెడ్డి నగర్ లో ఆదం విజయ్ కుమార్ నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి సంతోష్ యాదవ్, దొమ్మాటి శివకుమార్, బోయిన్పల్లి మార్కెట్ డైరెక్టర్ ఆమెర్, ప్రీతం, జగదీష్, రవి నాయక్,ఆరిఫ్, పాల్గొని, కేక్ కట్ చేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సికింద్రాబాద్ నియోజకవర్గం లో అన్నా అని పిలిస్తే నేనున్నాను భరోసా ఇచ్చే నాయకుడు ఆదం విజయ్ కుమార్ అన్న అని అన్నారు. వారు నిండు నూరేళ్లు చల్లగా ఆ భగవంతుడు కాపాడుతూ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని భగవంతుని కోరుకున్నారు. మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొన్నారు.

NN NEWS
నగర నిజం

NN NEWS
నగరనిజం